జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 94 | హైదరాబాద్, జనవరి 22 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## జనవరి 26న
# బహుజన మాక్ అసెంబ్లీకి సర్వం సిద్ధం



హైదరాబాద్ (ప్రజాపాలన) : అసెంబ్లీ అంటే శాసనాలను తయారు చేసి, వాటి అమలుకై కృషి చేసే ప్రజాప్రతినిధుల సభ ,ఒక రకంగా చెప్పాలంటే రాష్ట్ర భవిష్యత్తు ని నిర్మించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులకు అవకాశంగా ఇచ్చిన వేదిక, నిస్వార్థంగా, నిజాయితీగా ఉన్న ప్రజాప్రతినిధులు దీన్నొక దేవాలయంగా భావిస్తారు. మరి అలాంటి చోట మనదేశంలో అధికంగా ఉన్న మన బహుజన ప్రజాప్రతినిధులు మన బహుజన సమస్యలు పరిష్కరించడంలో ఎంతవరకు సఫలీకృతం అవుతున్నారు. అన్నదానికి దృశ్యరూపమే ఈ మాక్ అసెంబ్లీ. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ వారు,పూలే,అంబేద్కర్ రాజ్యాధికార సమితి, స్నేహ సంస్థలు సంయుక్తంగా విజయవాడ మాకినేని బసవపున్నయ్య భవన్‌లో జనవరి 26వ తేదీన మాక్ అసెంబ్లీని నిర్వహించడానికి సకలసన్నాహాలు పూర్తి చేశారు.

### అసలు ఈ మాక్ అసెంబ్లీ అంటే ఏంటి?

మన అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రతీ రాష్ట్రానికి ఒక శాసన సభ ,శాసన మండలి ని ఆయా రాష్ట్రాల స్థితి గతులు,రాష్ట్రాన్ని పరిపాలించడానికి చేయాల్సిన శాసనాలను తీసుకు రావడానికి,రాష్ట్రంలో ఉన్న ప్రజాసమస్యలపై చర్చించడానికి మన రాజ్యాంగం ప్రజాప్రతినిధులకు ఇచ్చిన వేదిక నే శాసనసభ (అసెంబ్లీ) అంటారు. ఈ అసెంబ్లీ ని నిర్వహించడానికి ఒక స్పీకర్, అధికారపక్ష నేత అంటే ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష నాయకుడు, సభ్యులు, మిగతా పార్టీల సభ్యులు ఎలా ఉంటారో ఆలాంటి వారిని సాధారణ ప్రజానీకంతో దృశ్యరూపంగా మలచి ఏయే ప్రజాప్రతినిది చర్చల్లో ఎలా స్పందిస్తున్నారో కంటికి కట్టినట్లు చూపించడమే ఈ మాక్ అసెంబ్లీ. మన అసెంబ్లీ లో జరిగిన విధంగా వాడీ వేడి చర్చలు, వాకౌట్లు,ప్రశ్నోత్తరాల సమయాలు లాంటివి సాధారణ ప్రజలు ఎం ఎల్ ఏ లు,ఎం ఎల్ సి లను అనుకరిస్తూ సాగుతుంది.

### బహుజన మాక్ అసెంబ్లీ ఆవశ్యకత




పేరుకు మాత్రమే మనదేశంలో బహుజనుల జనాభా అధికం మరి వారి సమస్యలపై మన చట్టసభలు అందులో సభ్యులు ఎలా స్పందిస్తున్నారో ఈ మాక్ అసెంబ్లీ ద్వారా ప్రజలకు విస్పష్టంగా చూపించడమే ఈ మాక్ అసెంబ్లీ ప్రధాన ఉద్దేశ్యం. బహుజన సమస్యలు ఎంత వరకు పరిష్కరించబడ్డాయి,అసలు మన బహుజన ప్రజాప్రతినిధులు ఎంత వరకు కష్టపడుతున్నారు వారి కష్టాన్ని ఈ మాక్ అసెంబ్లీ లో వీక్షించొచ్చు. సభాకార్యక్రమాలు, సభా సాంప్రదాయాలు అందులో మన బహుజన నాయకులకు దక్కుతున్న అవకాశాలు ఎంత అనేది ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

### బహుజనుల సమస్యలే ప్రధాన ఎజెండా
### బహుజనుల రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం

### ఎంత మంది పాల్గొంటారు?

ఆంధ్రప్రదేశ్ కి సంబంధించి అసెంబ్లీ లో ప్రజాప్రతినిధులు 175 మంది ఎమ్మెల్యేలు,90 మంది ఎమ్మెల్సీలు, ప్రత్యేకంగా ఎస్ సి ఎమ్మెల్యేలు 35 మంది, ఎస్ టి ఎమ్మెల్యేలు 15, ముస్లింలు 17, క్రిస్టియన్‌లు10, బుద్ధిస్ట్ లు 10 మంది పాల్గొంటారు. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ లక్ష్యాలు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ లక్ష్యాలు ప్రధానంగా బహుజనులకు రాజ్యాధికారం బహుజన సమస్యల కు సత్వర పరిష్కారం. బిసి, ఎస్ సి,ఎస్‌టిలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పాటు చేయాలి. మహిళలకు అన్నింటా 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ఎస్ సి లకు మత స్వేచ్ఛ కల్పించాలి. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించాలి. లాంటివి కొన్ని ప్రధాన డిమాండ్ లు గా ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్, పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి, స్నేహ సంస్థలు సంయుక్తం గా నిర్వహిస్తున్నాయి. నిస్వార్థంగా, బహుజనోద్ధరణకు,బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా తలపెట్టిన ఇటువంటి గొప్ప కార్యక్రమాలకు సహకరిద్దాం, వీలయినంత తోడ్పాటును అందిద్దాం.

# సీతారామ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి:కేసీఆర్



హైదరాబాద్,జనవరి 21, ప్రజాపాలన : ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. కొత్త ఆయకట్టును సృష్టించడంతో పాటు, నాగార్జునసాగర్ ఆయకట్టును కూడా కలుపుకుని పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును అత్యంత ముఖ్యమైనదిగా భావించాలని సీఎం అన్నారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం కేసీఆర్ గురువారం ప్రగతి భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి, సీఎస్ సోమేశ్ కుమార్, నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణరావు, సీఎం కార్యదర్శి స్మితా సభర్వాల్, ఈఎన్‌సీలు మురళీధర్ రావు, హరేరామ్, సీఈలు వెంకట కృష్ణ, శంకర్ నాయక్, మధుసూదన్ రావు, ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, హరిప్రియ, సండ్ర వెంకట వీరయ్య తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో..

# సీరం ఇన్‌స్టిట్యూట్‌లో అగ్నిప్రమాదం
### ఐదుగురు మృతి



ముంబై,జనవరి 21, ప్రజాపాలన : సీరం ఇన్‌స్టిట్యూట్‌లో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదుగురు మరణించారు. మహారాష్ట్ర పూణేలోని మంజ్రీ ప్లాంట్‌లో కొత్తగా నిర్మిస్తున్న భవనంలో మంటలను పూర్తిగా అదుపు చేసినట్లు పూణే మేయర్ మురళీధర్ మొహల్ తెలిపారు. అనంతరం లోపల పరిశీలించగా ఐదుగురి మృతదేహాలు లభ్యమయ్యాయని చెప్పారు. చనిపోయిన వారు భవన నిర్మాణ కార్మికులుగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. మంటలు వ్యాపించినప్పుడు సంఘటనా స్థలం నుంచి నలుగురిని కాపాడినట్లు వివరించారు. అందులోని సిబ్బంది అంతా బయటకు పరుగులు తీశారని చెప్పారు. అగ్ని ప్రమాదానికి కారణం ఏమిటన్నది తెలియరాలేదని, వెల్డింగ్ పనుల వల్ల మంటలు వ్యాపించి ఉంటాయని అనుమానిస్తున్నట్లు మిగతా 2లో..

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
### ఆరుగురు మృతి.. 15 మందికి గాయాలు

నల్లగొండ,జనవరి 21, ప్రజాపాలన : నాగార్జున సాగర్ –హైదరాబాద్ హైవేపై పీఏ పల్లి మండలం అంగడిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.



ఎదురుగా వస్తున్న బోలెరో వాహనాన్ని తప్పించబోయి ఆటో లారీని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు వ్యక్తులు మృతిచెందారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దేవరకొండ దవాఖానకు తరలించారు. బాధితుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. వీరంతా చింతబావి గ్రామానికి చెందిన రోజువారీ కూలీలుగా గుర్తించారు. మృతులను ఆటో డ్రైవర్ మల్లేశం, నోమల పెద్దమ్మ, నోమల సైదమ్మ, కొట్టం పెద్దమ్మ, గొడుగు ఇద్దమ్మ, మల్లమ్మగా గుర్తించారు.

## ప్రధాని మోదీ, ముఖ్యమంత్రులకు రెండో దశలో టీకా !




న్యూఢిల్లీ,జనవరి 21, ప్రజాపాలన : ప్రధాని మోదీతో పాటు అన్ని రాష్ట్రాల సీఎంలు రెండో దశలో కోవిడ్ టీకా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రులతో జరిగిన సమావేశంలో మాట్లాడిన ప్రధాని మోదీ.. రాజకీయవేత్తలతో పాటు 50 ఏళ్లు దాటిన వారు రెండవ రౌండ్‌లో టీకా తీసుకోవాలన్న సూచన చేశారు. తొలి దశలో కేవలం ఫ్రంట్‌లైన్, హెల్త్ వర్కర్లకు మాత్రమే టీకా వేస్తున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో టీకా పంపిణీ జోరుగా సాగుతోంది. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు సుమారు 7.86 లక్షల హెల్త్ కేర్ వర్కర్లు టీకాలు వేసుకున్నట్లు కేంద్రం పేర్కొన్నది.

# ఈ ఘనత కేసీఆర్, కేటీఆర్‌లదే:ఎర్రబెల్లి



హైదరాబాద్,జనవరి 21, ప్రజాపాలన : వందశాతం ఫంక్షనల్ ట్యాప్ కనెక్షన్ రాష్ట్రంగా తెలంగాణ నిలవడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. ఈ ఘనత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లదే అన్నారు. ఈ స్వప్నాన్ని సాకారం చేసిన సీఎంకి, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 25 ఏండ్ల కింద సీఎం కేసీఆర్ సిద్దిపేటలో ప్రారంభించిన మంచినీటి పథకమే మిషన్ భగీరథగా మారి నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మిషన్ భగీరథ పథకం ఆదర్శంగా కేంద్రం జల్ శక్తి పథకం మొదలు పెట్టిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలతో స్వచ్ఛమైన, శుద్ధి చేసిన, ఆరోగ్యవంతమైన మంచినీటిని వంద శాతం ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. మిగతా 2లో..



# బిజెపి బహిరంగ సభతో టిఆర్ఎస్ కు వణుకు

**జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( ప్రజాపాలన ) : బిజెపి బహిరంగ సభతో టిఆర్ఎస్ పార్టీ నాయకుల వెన్నులో వణుకు పుట్టిందని జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని నాగేష్ గుప్త గార్డెన్ లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసిఆర్ మాట్లాడిన అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ లోనే రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడితే తప్పేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో, ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఒక్కటైనా నెరవేర్చాడా అని అన్నారు. మా నీళ్ళు, మా నిధులు, మా నియామకాలు మాకే కావాలని పదే పదే చెప్పిన కేసిఆర్ మాట తప్పాడని విమర్శించారు. దళిత ముఖ్య మంత్రిని చేస్తానని దళితులను మోసం చేయలేదా అని ప్రశ్నించారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని ఉత్తర ప్రగల్బాలు పలికాడని ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీలో మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ చేరడంతో తన ఎమ్మెల్యే పదవికి ఎక్కడ ఎసరు వస్తుందోనని అసత్యారోపణలు విమర్శించారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పిన్నతల్లికి పిండం పెట్టినట్లుగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సంబోధించడం సబబుగా లేదని ఎత్తి చూపారు. ముందు తాము మాట్లాడే భాష మంచిగా ఉంటే ఎదుటి వ్యక్తి కూడా గౌరవంగా మాట్లాడుతాడన్నారు. మా బిజెపి రాష్ట్ర నాయకుడు అసలు హిందువే కాడని సిఎం చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సభాముఖంగా నేను హిందువునని డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటానని బండి సంజయ్ విసిరిన సవాల్ కు కేసిఆర్ బదులివ్వాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పూర్తిగా లబ్ది పొందినది కేవలం కేసిఆర్ కుటుంబీకులని దెప్పి పొడిచారు. అసత్య ఆరోపణలతో లబ్ది పొందాలనుకుంటే వట్టి మూర్ఖత్వమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాండుగౌడ్ , విజయ్ భాస్కర్ రెడ్డి, సుచరితారెడ్డి, సాయిక్రిష్ణ, రాజేందర్ రెడ్డి, నవీన్ కుమార్, శివప్రసాద్, విజయ్ రాజ్, అమరేందర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, పోకల సతీష్, సత్యనారాయణ రెడ్డి, బున్న శ్రీకాంత్, శివరాజ్, వెంకటయ్య, భరత్, మహిపాల్ రెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు కిష్టాపూర్ గ్రామస్థుల ధర్నా

**తమ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి21 ప్రజాపాలన :40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని కోరుతూ జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ప్రజలు దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు గురువారం ధర్నా నిర్వహించి , అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతిపత్రం అందజేశారు.ముందు గా జిల్లా కేంద్రంలో ని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరు డప్పులు చప్పుడు తో స్థానిక ఐబి చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్ళారు. అక్కడ దర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా దళిత సంఘాల నాయకులు కిష్టాపూర్ గ్రామస్థులు మాట్లాడుతూ కిష్టాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 270,305,308 లలో 319 ఎకరాల ప్రభుత్వ పరంపొగు భూమి ఉఃదని ,అట్టి భూమి నుండి 130ఎకరాల భూమిని తమ పూర్వీకులు సాగుచేశారని పేర్కొన్నారు. వారి వారసత్వం గా సంక్రమించిన ఆ భూములు తాము సాగు చేసుకుంటూ దాని పై ఆధారపడి బ్రతుకుతున్నాము అని పేర్కొన్నారు. అదే సర్వే నంబర్లలో కొంత భూమిని గత ప్రభుత్వం బిసి,ఎస్టీ లకు పట్టాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల వాగ్దానం గా పేర్కొన్న దళితులకు3ఎకరాల భూపంపిణీ పథకం తమక వర్తింపజేయాలని కోరారు. ఇటీవల తము 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిలో అడవీశాఖ అధికారులు వచ్చి తమని సాగు చేసుకోవద్దు చెప్పారని , భూమిలోకి వస్తే కేసులు పెడతామని హెచ్చరించారని ఆవేదన వ్యక్తం చేశారు.40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న మా భూములకి ప్రభుత్వం పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బొట్ల సంజీవ్,కొల్లూరి రాజన్న,జక్కుల సురేష్, బాపురావు, వెంకటేష్ ,నర్సయ్య లు పాల్గొన్నారు.

## సీరం ఇన్‌స్టిట్యూట్‌లో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

పూణే మేయర్ మురళీధర్ వెల్లడించారు.మరోవైపు అగ్నిప్రమాదంలో ఐదుగురు మరణించిన విషయం తెలిసిందని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు.

# డీఎంకేకు సింబల్ కష్టాలు



**చెన్నై, జనవరి 21 (ప్రజాపాలన) :** ఏ ఎన్నకలయినా గుర్తు ప్రధానం. ప్రజలు ఓట్లేసేది గుర్తు చూసి మాత్రమే. సింబల్ ప్రతి ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే రాజకీయ పార్టీలు ప్రజల్లో బలంగా పాతుకు పోయిన తమ "ముద్ర" ను చెరిగిపోకుండా కాపాడుకుంటాయి. పార్టీ మనుగడ కూడా గుర్తు మీదనే ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు తమిళనాడు ఎన్నికలలో గుర్తు ల విషయం కూటమిలో ఇబ్బందిగా మారింది. ప్రధానంగా డీఎంకేలో గుర్తు అంశం చర్చనీయాంశమైంది.డీఎంకే కూటమిలో అనేక పార్టీలున్నాయి. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో కూటమిలోని పార్టీలకు డీఎంకే స్థానాలను కేటాయించాల్సి ఉంటుంది. సీట్ల సర్దుబాటు అంశం ఇంకా డీఎంకేలో కొలిక్కి రాలేదు. ఈసారి వీలయినన్ని తక్కువ స్థానాలను తమ మిత్ర పక్షాలకు కేటాయించాలన్న ఆలోచనలో డీఎంకే ఉంది. అధికారంలోకి వస్తామన్న నమ్మకమే ఇందుకు కారణంగా చెప్పొచ్చు. అందుకే తక్కువ స్థానా లతో సరిపెట్టాలని డీఎంకే అధినేత స్టాలిన్ భావిస్తున్నారు.డీఎంకే కూటమిలో కాంగ్రెస్ ప్రధాన మిత్రపక్షం. దీంతో పాటు ఎండీఎంకే, సీపీఐ, సీపీఎం, డీపీఐ, ఐయూఎంఎల్, మణిదనేయ మక్కల్ కట్చి పార్టీలున్నాయి. అంటే డీఎంకే కాకుడా ఆరు పార్టీలున్నాయి. ఈ పార్టీలన్నింటికి సీట్ల సర్దుబాటును చేయాల్సి ఉంది. ఈసారి డీఎంకే ది అధికారం ఖాయమన్న సర్వే ఫలితాలతో ఎక్కువ స్థానాలను డీఎంకే మిత్రపక్షాలు ఆశిస్తున్నాయి. తమకు పట్టున్న ప్రాంతాల జాబితాను ఇప్పటికే డీఎంకేకు ఆ పార్టీలు సమర్పించినట్లు తెలుస్తోంది.అయితే గత కొంతకాలంగా డీఎంకే అధినేత స్టాలిన్ మిత్ర పక్షాలు ఎవరైనా తమ గుర్తుపై పోటీ చేయాలని చెబుతూ వస్తున్నారు. జాతీయ పార్టీ కావడంతో కాంగ్రెస్ ఇందులో మినహాయింపు ఉండే అవకాశాలున్నాయి. మిగిలిన చిన్నా చితకా పార్టీలకు మాత్రం ఆ అవకాశం ఇవ్వబోనంటున్నారు. కానీ ఇందుకు ఆ పార్టీలు అంగీకరించడం లేదు. పార్లమెంటు ఎన్నికలలో ఈ ఫార్ములానే స్టాలిన్ పాటించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం తమకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన గుర్తుపైనే పోటీ చేస్తామని చెబుతున్నాయి. మొత్తం మీద ఈ అంశం డీఎంకేకు చికాకు తప్పేట్లు లేదు.

## రేవంత్ రెడ్డి పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. విచారణ వాయిదా

హైదరాబాద్: ఏసీబీ కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ జరిగింది. కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి, ఉదయ్ సింహా విచారణకు హాజరయ్యారు. ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదన్న రేవంత్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఓటుకు నోటు కేసు

కాగా తెలుగు రాష్ట్రాల్లో ఓటుకు నోటు కేసు సంచలనం రేపింది. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి.. నామినేటెడ్ ఎమ్మెల్యే అయిన స్టీఫెన్ సన్‌కు డబ్బులు ఇచ్చేందుకు యత్నించారు. దీంతో ఏసీబీ అధికారులు అప్పట్లో రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అనంతరం జరిగిన విచారణలో వేం నరేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, ఉదయసింహా, సెబాస్టియన్ పేర్లను కూడా చేర్చారు. దీంతో వీరిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వీరంతా బెయిల్‌పై ఉన్నారు. విచారణ కొనసాగుతోంది.

# మెట్ పల్లిలో టీఆరెస్,బిజెపి మధ్య ఘర్షణ





మెట్ పల్లి, జనవరి 21 (ప్రజాపాలన): మెట్ పల్లిలో ఉద్రికత్త నెలకొంది. బీజేపీ, టీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో భారీ ఎత్తున పోలీసు బలగాలు మోహరించారు. జగిత్యాల ఎస్పీ సింధూ శర్మ మెట్ పల్లికి చేరుకుని సమీక్షించారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఓ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అయోధ్య రామాలయ నిర్మాణం విషయంలో వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో మెట్ పల్లి. కోరుట్ల లో బీజేపీ నాయకులు నిరసన చేపట్టి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఫెక్సీని దగ్దం చేశారు. కానీ మెటుపల్లి లో ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక టీఆర్ఎస్ నాయకులు కూడా హుటాహుటిన అక్కడకు చేరుకుని బీజేపీ నాయకులను అడ్డుకున్నారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకోగా పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. చివరకు పోలీసులను కూడా బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల నాయకులు నెట్టివేశారు. దింతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. డిపో నుండి కొత్త బస్ స్టాండ్ వరకు ట్రాఫిక్ నిలిచి పోయింది.

**ఎమ్మెల్యే ఇంటి వద్ద పహారా:** మెట్ పల్లిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మెట్ పల్లిలోని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఇంటి వద్ద పోలీసు బలగాలను మోహరించారు. ఆయన ఇంటి చుట్టు ప్రత్యేకంగా బందోబస్తు చేపట్టారు.

# రథయాత్రలో ప్రతి జిల్లా టచ్...

**విజయవాడ, జనవరి 21, (ప్రజా పాలన) :** ఏపీలో బీజేపీ స్పీడ్ పెంచింది. ఇన్నిరోజులు నిరసన కార్యక్రమాలతో సరిపెట్టిన కమల దళం ఇప్పుడు రాష్ట్రవ్యాప్త పర్యటనకు రెడీ అయ్యింది. వచ్చే నెల 4 నుంచి రథయాత్ర చేపట్టనుంది. దేవాలయాలపైదాడులు, డీజీపీగౌతమ్ సవాంగ్ ఆరోపణలు, తిరుపతి ఉప ఎన్నికపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు కాషాయం పార్టీ నేతలు. ప్రతి జిల్లాని టచ్ చేసేలా రాష్ట్ర పర్యటనకి సిద్దమయ్యారు. అయితే ఇది తిరుపతి ఎన్నికల వ్యూహమా..తామే ప్రత్యాయ్నం అని చెప్పే ప్రయత్నమా అన్న దానిపై ఏపీ రాజకీయాల్లో చర్చ నడుస్తుంది. బీజేపీ యాత్ర వెనుక పక్కా ప్లాన్ ఉన్నట్లు తెలుస్తోంది. అంతర్వేది ఘటనలో బీజేపీ విశ్వరూపం ప్రదర్శించింది. అంతర్వేది వరకూ ర్యాలీకి పిలుపునిచ్చింది. ఐతే కరోనా కారణంగా పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఐనా బీజేపీ కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. భారీకేడ్లను దాటుకొని వెళ్లారు. బీజేపీ నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు సంధించారు. దాంతో అధికార పార్టీ సీబీఐ విచారణకు కోరింది. తాము డిమాండ్ చేయడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరిందని కమలం నేతలు చెప్పుకున్నారు.ఇప్పటి వరకు పాలన విషయాల్లో అంత ఘాటుగా రియాక్ట్ అవ్వని బిజెపి?ఇప్పుడు గేరు మార్చడం వెనుక ప్రత్యేక వ్యూహం కనిపిస్తుంది. అమరావతి విషయంలో డబుల్ గేమ్ అనే ముద్ర బిజెపికి మైలేజ్ తేకపోగా?డిఫెన్స్ లో పెట్టేసింది. దీంతో తమ పేటెంట్ గా భావించే హిందూత్వ అంశాన్నే ఎత్తుకుంది. రాష్ట్రంలో జరగుతున్న పరణామాలు కూడా బిజెపి అటు వేగంగా అడుగులు వెయ్యడానికి దోహదం చేశాయి. దీంతో బిజెపి కపిల తీర్థం నుంచి రామతీర్థం వరకు యాత్రకు సిద్దం అయ్యింది. ఐతే..రామతీర్థం విషయంలో మాత్రం అంతగా పోరాటం చేయలేకపోయింది. కాస్త ఆలస్యంగా రియాక్ట్ అయిన బీజేపీ నేతలు రెండు రోజుల పాటు పోరాటం చేసింది. ఈ విషయంలో టీడీపీ తీవ్రంగా స్పందించింది. చంద్రబాబు బోడికొండకు వెళ్లడం, హిందూ మతాన్ని వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని చంద్రబాబు కామెంట్లు చేశారు. ఈ ఎపిసోడ్‌లో బీజేపీ కంటే టీడీపీ గట్టిగా పోరాటం చేసిందన్న వాదనలు విన్పించాయి. దాంతో బీజేపీ ఈ ఇష్యూని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి మైలేజ్ పొందాలన్నది వ్యూహం. సోము వీర్రాజుకు బాధ్యతలు కట్టబెట్టిన తర్వాత కాస్త దూకుడు పెంచింది. అంతర్వేది రథం ఘటన నుంచి మొన్న జరిగిన రామతీర్థం ఇష్యూ వరకూ.. రోడ్డెక్కి ఫైట్ చేసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడింది. నిరసన కార్యక్రమాలు చేపట్టింది. వైసీపీతో నువ్వానేనా అన్నంత రేంజ్‌లో ఫైట్ చేసింది. ఐనా? అంత బలంగా ప్రజల్లోకి వెళ్లలేకపోయామన్న భావన పార్టీ కార్యకర్తల్లో ఉంది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపడితే ఇటు క్యాడర్‌లోనూ ఉత్సహాన్ని నింపినట్లు అవుతందని పార్టీ నేతలు భావిస్తున్నారు. అందులో భాగంగానే వారం రోజులపాటు ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పథకా లు, పాలన విషయంలో ఆచి తేచి విమర్శలు చేసిన కలమ నాథులు.. దేవాలయల విషయంలో మాత్రం తీవ్రంగా రియాక్ట్ అవుతున్నారు. ప్రభుత్వాన్ని తిట్టే విషయంలో ఉన్న కట్టుబాట్లు, స్వీయ ఆంక్షలను సైతం పక్కన పెట్టి..దుమ్ము రేపుతు న్నారు. ఏపీ రాజకీయాలుఇన్నాళ్లు కులం చుట్టే నడిచాయి, నడిపించారు. కాలం మారింది. పార్టీలు మారాయి. ప్రభుత్వాలు మారాయి. ఇప్పుడు విధానాల్లోనూ మార్పులొచ్చాయి. ఇప్పుడు మతంచుట్టూరాజకీయం నడుస్తోంది.





## ప్రజాపాలన మరియు స్నేహ టివి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

మెట్ పల్లి, జనవరి 21 (ప్రజాపాలన): కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక మరియు స్నేహ టివి శాటిలైట్ ఛానల్ 2021 కాలెండర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రచురించటంలో మరియు ప్రచారం చేయటంలో పత్రిక మరియు టివి ముందుందని వారికి ప్రేత్యేక ధన్యవాదాలు చెప్పుతూ మరియు హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బోడ మనోహర్ నంద, నియోజకవర్గ ఇంచార్జి రిపోర్టర్ బొల్లం రాజు, మల్లాపూర్ రిపోర్టర్ వట్టిమల్ల వెంకటస్వామి, టీఆరెస్ నాయకులు బొల్లం రఘు, మాజి ఎంపిపి బద్దం విజయ నర్సరెడ్డి, వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు మరియు నాయకులు పాలుగొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అంకితభావంతో పనిచేయాలి

**బాలల సంక్షేమ సమితి ఉమ్మడి జిల్లా చైర్మన్ ఖాజా మియా**



ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాపాలన):జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అంకితభావంతో పనిచేయాలని బాలల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎండి ఖాజామియా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలల సంక్షేమ భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. దీని కోసం పోలీసులు కార్మిక శాఖ లతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. పని ప్రదేశాల్లో పిల్లలను కార్మికులుగా పెట్టుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన 107 మంది బాల కార్మికుల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని వారికి ఉన్నత భవిష్యత్తు అందించడానికి ప్రయత్నం చేయాలన్నారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో బాగా పని చేసినప్పుడే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. జిల్లాలో సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, సిబ్బంది శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఘనత కేసీఆర్, కేటీఆర్‌లదే:ఎర్రబెల్లి

(మొదటి పేజీ తరువాయి)

నూటికి నూరు శాతం ఫ్లోరైడ్ రహిత నీటిని అందిస్తున్న ఘతన కూడా మిషన్ భగీరథదేనన్నారు. అత్యంత వెనుకబడిన, మారుమూల గ్రామాలకు కూడా మంచినీటిని అందిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే మిషన్ భగీరథ బాటిళ్లను అన్ని ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల కార్యాలయాలకు సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామీణులకు ఒక్కొక్కరికి 100 లీటర్లు, పట్టణవాసులకు ఒక్కొక్కరికి 135 లీటర్లు, నగరవాసులకు ఒక్కొక్కరికి 150 లీటర్ల చొప్పున నీటిని అందిస్తున్న రాష్ట్రం కూడా తెలంగాణ మాత్రమే అన్నారు. ప్రజలకు కృష్ణా, గోదావరి నదుల ద్వారా భూ ఉపరితల నీటిని అందివ్వడం ద్వారా అత్యంత ఆరోగ్యకరమైన మంచినీటిని అందిస్తున్న రాష్ట్రం కూడా తెలంగాణే అన్నారు. ఈ శాఖను నిర్వహిస్తున్నందుకు తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు.

## సీతారామ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి:కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అటు గోదావరి, ఇటు కృష్ణా నదుల మధ్య ఉన్న ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకే ప్రభుత్వం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టిందన్నారు. దుమ్ముగూడెం పాయింట్ వద్ద గోదావరి నదిలో ఏడాది పొడవునా పుష్కలమైన నీరు అందుబాటులో ఉంటుంది. ఈ నీటి ద్వారా యావత్తు ఖమ్మం జిల్లాకు నీరు అందించవచ్చన్నారు. దుమ్ముగూడెం నుంచి నీటిని ఎత్తి పోసి అటు ఇల్లందు వైపు, ఇటు సత్తుపల్లి వైపు, మరోపక్క పాలేరు రిజర్వాయర్‌కు లిఫ్టులు, కాల్వల ద్వారా నీటిని తరలించాలన్నారు. సత్తుపల్లి, ఇల్లందు వైపు వెళ్లే కాలువలకు సంబంధించిన మిగిలిన పనుల సర్వే వెంటనే పూర్తి చేసి, టెండర్లు పిలవాలని ఆదేశించారు. మున్నేరు, ఆకేరు వాగులపై అక్విడెక్టులను నిర్మించి, పాలేరు రిజర్వాయర్ వరకు కాల్వల నిర్మాణాన్ని జూన్ నెల నాటికి పూర్తి చేయాలన్నారు.

# మేలైన జొన్న రకాలతోనే అదిక దిగుబడి

**కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డా.ఎం.రాజేశ్వర్ నాయక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 21 , ప్రజాపాలన :మేలైన జొన్న రకాలతోనే రైతులకు అదిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందనికృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రా%శీ% కో-ఆర్డినేటర్ డా.ఎం. రాజేశ్వర్ నాయక్ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం అద్వర్యం లో పంపిణీ చేసిన వేలైన జోన్న రకం పంటచెన్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి వారు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తూ వారి సామాజిక మరియు ఆర్థిక స్థితిగతులలో మార్పు తెచ్చే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.రైతులకు అందించే అత్యుత్తమ జొన్న రకాలైన యం.జె 278(కిన్నెర) ,సిఎస్ వి 29ఆర్ రకాలను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ జొన్న రకాలు యాసంగి లో సాగు చేసుకున్నప్పుడు తక్కువ నీటి సౌకర్యం ఉన్న ప్రదేశాలలో అలాగే నీటి ఎద్దడినీ కూడా తట్టుకుని మంచి దిగుబడి ఇవ్వగలగుతాయని అన్నారు. ఈ రకాలు 2 నుంచి 2.2 మీటర్ల ఎత్తు వరకు పెరిగి ఎకరానికి 12 నుండి 16 క్వింటాళ్ల దిగుబడిని ఇవ్వడంతోపాటు ఎకరానికి 50 నుంచి 60 క్వింటాళ్ల నాణ్యమైన పోషక విలువలతో కూడిన చొప్పను కూడా అందివ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ రకాలు మామూలుగా చూసే కాండం తొలుచు పురుగు, ఆకు మచ్చ పురుగు , కుంకుమ తెగులును సమర్థవంతంగా ఎదురుకోగలు గుతా యని పేర్కొన్నారు.

ఆహారంలో జొన్నలు తప్పనిసరి. జొన్నలు ఎక్కువ పోషక విలువలు కలిగి ఉండి ఆరోగ్య రీత్యా చాలా శ్రేష్టమైన ఆహారం అని ఆయన అన్నారు. వీటిలో పీచు పదార్థాలు అధికంగా ఉండడంతో పాటు శరీరానికి కావలసిన ఇనుము, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు ఎక్కువ మొత్తంలో వుంటాయి కాబట్టి మార్కెట్ డిమాండ్ కలిగి న పంటగా రైతులు చూడాలని కోరారు. జోన్న లలో పిండి పదార్థాలు, మాంసకృత్తులు వరి, గోధుమ కంటే నెమ్మదిగా జీర్ణం అవుతాయి. మధుమేహం, స్థూలకాయం సమస్యలున్నవారు వీటిని వినియోగించి ఆ సమస్యలను నియంత్రించుకోవచ్చని , అదేవిధంగా జొన్న చొప్ప కూడా పశువులకు మంచి బలవర్ధకమైన ఆహారంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ విధంగా మేలైన జొన్న రకాలను సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులను పొందడంతో పాటు జొన్నలను మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని చూసించారు.



## ఈ నెల 30న పి.డి.యన్. బియ్యం బహిరంగ వేలం

**మంచిర్యాల తహశీల్దార్ రాజేశ్వర్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 21, ప్రజాపాలన :జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు వివిధ సందర్భాలలో తనిఖీలు చేపట్టి స్వాధీనం చేనసుకున్న పి.డి.యన్ బియ్యం నిల్వాలు 353.07 క్వింటాళ్ళను విక్రయించేందుకు గాను ఈ నెల 30న మధ్యాహ్నం 3 గం౹౹లకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎం.ఎల్.ఎన్. పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల తహశిల్దార్ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 5 వేల రూపాయల ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనాలని చూసించారు, వేలము ముగిసిన అనంతరం చెల్లించిన పైకమున కు రశీదు తీసుకొని సొమ్ము తీసుకోవాలని కోరారు, ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారికి నరుకును స్వాధీపర్చుటకు జిల్లా అదనపు కలెక్టర్ ఉ త్తర్వులకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు. అనుమతి ఇచ్చిన 24 గం?ల లోపు పాటకు నంబంధించిన మొత్తము పైకపు చెల్లించి నరుకును స్వాధీపర్చుకోవాలని, వేలము జరుపుటకు ముందు రోజులలో నరుకును పరిశీలించుకొనుటకు అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. బహిరంగ వేలము తుది నిర్ణయము వేలము జరిపించిన అధికారి కలిగి యుంటారని తెలిపారు. బహిరంగ వేలమునకు హాజరగు వారు తాము ప్రత్యక్షంగా కాని, పరోక్షముగా కాని పి.డి.ఎన్. బియ్యం, చక్కెర గోధుమలు వ్యాపారం చేసే వారు లేదా రైస్ మిల్లర్ ఉండరాదని, ఇట్టి వేలములో బేవరేజెస్ కార్పొరేషన్, పౌరసరఫరాల కు సంబంధించిన వారు పాల్గొనవచ్చని తెలిపారు.

## యాక్షడెంట్ లో గాయపడిన వ్యక్తిని పరామర్శ



సారంగాపూర్, జనవరి 21 (ప్రజాపాలన):సారంగాపూర్ మండల్ కోనాపూర్ గ్రామానికి చెందిన మోతే రాజశేఖర్ అనే వ్యక్తి బుధవారం రాత్రి 8 గంటలకు టూవీలర్ యాక్సిడెంట్ లో గాయపడగ జగిత్యాల ఏరియా హాస్పిటల్లో సారంగాపూర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోలా శ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం కరీంనగర్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం కోసం రాజశేఖర్ ను అడ్మిట్ చేశారు. పరామర్శించిన వారిలో ఆర్ఎంపీ డాక్టర్ మధుకర్ రావు నిఖిల్ ఉన్నారు.

## రాయితీ రుణాల మంజూరు కోసం దరఖాస్తు గడువు పొడిగింపు

**కార్యనిర్వాహక నంచాలకులు హరినాథ రెడ్డి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 21,ప్రజాపాలన :జిల్లాలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులముల కార్యచరణ ప్రణాళిక క్రింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి పొందేందుకు రాయితీ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకొను గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు షెడ్యూల్డ్ కులముల సేవా నహకార అభివృద్ధి నంఘం కార్యనిర్వాహక నంచాలకులు హరినాథ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, కులం, ఆదాయం, ఆహార భద్రత కార్డు, పాన్కార్డు విద్యార్హత ధృవపత్రాలతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోతో మీ-సేవా కేంద్రాలలో, ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయేతర పథకాలకు 21-50 సం౹౹ల లోపు వారు, వ్యవసాయ పథకాలకు 21-60 సం౹౹ల లోపు వారు, శిక్షణ పథకాలకు 18-45 సం౹౹ల లోపు వారు అర్హులని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించరాదని తెలిపారు. ఐదు నంవత్సరాల కాలంలో ఎన్.సి. కార్పొరేషన్ నుండి రుణాలు పొందిన వారు అనర్హులని, ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ https:/tsobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ప్రతిని సంబంధిత మండల అభివృద్ధి అధికారి, పురపాలక సంఘ కమీషనర్ కార్యాలయములో నమర్పించాలని వివరాలకు జిల్లా ఎన్.సి. కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ట్రాన్స్ పోర్ట్ సెక్టార్ క్రింద దరఖాస్తు చేసుకునే వారికి బ్యాడ్జ నంబర్ తో కూడిన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని, గతంలో ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని మంజూరు కాని వారు తిరిగి ఆన్లైన్లో క్రొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని ఆనక్తి, అర్హత గల షెడ్యూల్డ్ కులముల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## స్వేచ్ఛ సర్వేక్షన్ కాలనీవాసులకు కార్పొరేటర్ అవగాహన



బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బాలాపూర్ కాలనీలో పర్యటించిన 17వ డివిజన్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి.ఆ కాలనీలో పర్యటిస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ వారు నిర్వహిస్తున్న నగర దీపిక కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.... ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఉండాలని తద్వారా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తూ శానిటేషన్ సిబ్బందికి సహకరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైష్ణవి, జోత్న మరియు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ గారి మరణం కాంగ్రెస్ కు తీరని లోటు:శ్రీనివాస్ యాదవ్ మేళం



మధిర నియోజవర్గం బోనకల్లు మండలం సీతానగరం గ్రామ సర్పంచ్ భర్త రామకృష్ణ ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ నందు మరణించారు. వారి అంతిమయాత్ర సీతానగరం నందు బంధువులు ప్రజలు స్నేహితుల నందర్శనార్థం ఉంచిన సందర్భంలో వారి లిపార్థివదేహానికి పూలమాలవేసిలి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా లిశ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూలి రామకృష్ణ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి బోనకల్ మండలం లో తీరని లోటు.కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా క్రమశిక్షణతో ఉంటూ నిత్యం పార్టీ కోసం తపించే వ్యక్తి రామకృష్ణ అని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గారు మరియు మండల నాయకులు మధిర డివిజన్ లిఅధ్యక్షులు అంబారుపేట రామారావు గారు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌పై మరోసారి విరుచుకుపడ్డ రాములమ్మ

హైదరాబాద్: టీఆర్ఎస్‌పై బీజేపీ నేత విజయశాంతి మరోసారి విరుచుకుపడ్డారు. అయోధ్య రామాలయానికి విరాళాలు ఇవ్వొద్దంటూ టీఆర్ఎస్ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు పిలుపునిచ్చారు. అయితే విద్యాసాగర్‌రావు వ్యాఖ్యలను సోషల్ మీడియా ద్వారా రాములమ్మ తప్పుబట్టారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై విజయశాంతి ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు సంధిస్తూ వస్తున్నారు. “దేవుళ్ళకు కూడా ప్రాంతీయవాదం అంటగట్టే వైపరీత్య మనస్తత్వం టీఆర్ఎస్ నేతలకే చెల్లు. దేశంలో మనది ఏ రాష్ట్రమైనా ముందుగా భారతీయులమనే విజ్ఞత మరచి అయోధ్య రాముడు... తెలంగాణ రాముడంటూ భేదభావాన్ని సృష్టిస్తున్నారు. అది చాలక అయోధ్య రామాలయానికి విరాళాలివ్వద్దని తమ ద్వేష మనస్తత్వాన్ని బయటపెట్టుకున్నారు. పైగా విరాళాన్ని భిక్షం అంటూ ఆరాధ్య భావంతో చేసే సమర్పణకు, అడుక్కోవడానికి తేడా తెలియని తమ అజ్ఞానాన్ని ప్రజలకు తెలియజేశారు. మన దగ్గర రాముడి ఆలయాలు లేవా... అంటున్న ఆ టీఆర్ఎస్ నేత.... ఇళ్లలోనే పూజా మందిరాలు ఉన్నప్పుడు గుళ్లకు... పుణ్యక్షేత్రాలకు వెళ్ళడం దేనికో.... చెప్పాలి. ఇలా తలతిక్కగా మాట్లాడి అహంకారాన్ని ప్రదర్శించే టీఆర్ఎస్ నేతలను ప్రజలు తప్పక ఇళ్లకే పరిమితం చేస్తారనే సంగతి గుర్తుంచుకోవాలి'' అని విజయశాంతి హెచ్చరించారు. అంతేకాదు ఆమె తన ఫేస్‌బుక్ పేజీలో జై శ్రీరాం అంటూ ముగించారు.

## జిపి నర్సరీలలో నాణ్యమైన వైవిధ్య మొక్కలు పెంచాలి

**జిల్లా కలెక్టర్ పౌసుమి బసు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( ప్రజాపాలన ) : గ్రామ పంచాయతీ నర్సీలలో నాణ్యమైన వైవిధ్య మొక్కలను పెంచాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 2021 సంవత్సరంలో మొక్కలు నాటేందుకు లక్ష్యాల మేరకు మొక్కలను పెంచాలని అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని నమావేశ మందిరంలో నిర్వహించిన సుమీక్షా నమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు సేకరించి ప్లాస్టిక్ బ్యాగులలో విత్తనాలు వెంటనే నాటాలని సూచించారు. జూలై మాసంలో నిర్వహించు హరితహారం కార్యక్రమంలో నిర్దేశించిన ప్రకారం అవసరం మేరకు మొక్కలు అందజేసేందుకు ఇప్పటి నుండే కృషి చేసి మొక్కలను సంరక్షించాలని సూచించారు. డంపింగ్ యార్డ్ ల వద్ద ఫెన్సింగ్ కొరకు గచ్చకాయ మొక్కలు నర్సరీలలో పెంచాలని సూచించారు. పట్టణాల సుందరీకరణకు వికారాబాద్, తాండూర్ పట్టణాలలోని ప్రధాన కూడళ్ళ వద్ద బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, డిఎఫ్ఒ వేణుమాధవ్, తాండూర్ ఆర్డిఒ అశోక్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లు, స్పెషల్ ఆఫీ నర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో రామమందిర నిర్మాణానికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనుకూలమా వ్యతిరేకమా స్పష్టం చేయాలి

**బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు బోయిన్ పల్లి ప్రవీణ్ రావు**



కరీంనగర్, జనవరి 21 (ప్రజాపాలన): దశాబ్దాల కాలంగా హిందువుల చిరకాల స్వప్నమైన టువంటి రామమందిరం నిర్మాణానికి అడ్డంకులు తొలిగి రామ్ మందిర నిర్మాణము అంగరంగ వైభవంగా జరిగే ఇటువంటి నందర్భంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని టిఆర్ఎస్ ప్రభుత్వంలో టిఆర్ఎస్ గుర్తుతో గెలిచిన టువంటి ఎమ్మెల్యేలు మందిరం నిర్మాణం కోసం సేకరిస్తున్న అటువంటి నిధులు గురించి తప్పుగా మాట్లాడడమే కాకుండా అయోధ్య రామమందిర నిర్మాణం లో భాగస్వామ్యం అయ్యే అదృష్టం తెలంగాణ ప్రజలకు దొరకడం కొంతమంది వ్యతిరేకించే విధంగా వ్యవహరించడం తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారు. కులమతాలకు పార్టీలకు అతీతంగా అయోధ్య రామమందిర నిర్మాణం లో పాలు పంచుకుంటుంటే కొంతమంది ఎమ్మెల్యేలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని బోయిన్ పల్లి ప్రవీణ్ రావు అన్నారు.

## పోలీసుల ప్రహరీల మధ్య కోనసాగిన మంత్రి తలసాని పర్యటన



జగిత్యాల, జనవరి 21 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పర్యటన పోలీసుల ప్రహరీల మధ్య కొనసాగింది. గంగపుత్ర సంఘ నాయకులను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని వారిని పోలిస్ స్టేషన్ కు తరలించారు. ఇటీవల మంత్రి తలసాని గంగపుత్రులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళనలు చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అయిన పలుచోట్ల ఉద్రిక్తత పరిస్థితిలు కూడ చోటు చేసుకున్నాయి.

# మధిర చేరుకున్న సి ఐ టి యు జీబు జాత

మధిర, జనవరి 21, ప్రజాపాలన :సి ఐ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మిక కర్షక ఐక్యత వర్ధిల్లాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా పర్యటిస్తున్న రాష్ట్ర జీబు జాత గురువారం మధిర చేరుకుందిలి. ఈ జీబు జాత కు మధిర మండల ,పట్టణంలో హమాలీలు, బిల్డింగ్ వర్కర్స్, సివిల్ సప్లై వర్కర్లు, వివిధ ప్రజా సంఘాలు, ఎస్ ఎఫ్ ఐ. మహిళా సంఘాలు ఘన స్వాగతం పలికాయి. ఈజీబు జాత మధిర పట్టణంలో ఆర్. వి కాంప్లెక్స్ వద్ద టి. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభ లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు. భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల ెఎౖ లి కాౕ ర్మి క్ౕ - కర్షకపోరుయాత్రజరుగుతుంది అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనేలి ఉపసంహరించుకోవాలి.మూడు వ్యవసాయ చట్టాలు, విద్యుత్ నవరణ బిల్లు-2020ని రద్దు చేయాలి అన్నారు. కార్మిక చట్టాలు మొత్తాన్ని మోడీ రద్దు చేసి కార్మికవర్గం వెన్ను విరిచారు అని, .ఈ జీబు జాతా లో సి. ఐ. టి .యు జిల్లా అధ్యక్షుడు , తుమ్మ .విష్ణువర్ధన్ , ప్రధాన కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వర రావు, వార్కింగ్ ఉమెన్ జిల్లా కార్యదర్శి. పి రమ్య, రైతురాష్ట్ర సంఘం నాయకులు కట్టా గాంధీ. ,సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నరసింహారావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల. ప్రభాకర్, సిఐటియు జిల్లా నాయకులు పడకం టి. మురళి, ఎస్ఎఫ్ఐ మధిర డివిజన్ కార్యదర్శి వడ్రా ణపు మధు, హమాలీ రాష్ట్ర నాయకులు నావాల శ్రీనివాసరావు,,రెడపంగి. ప్రసాద్, అనంత రాములు, దుర్గయ్య, మాధవరావు, పోతురాజు, శ్రీను ,రాము, నాగమల్లేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా కార్యదర్శి వెంకయ్య,ఆవుల. శ్రీనివాసా రావు, తదితరులు పాల్గొన్నారు.




## చేపల వ్యాపారం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 21, ప్రజాపాలన:2020-21 సంవత్సరానికి గాను మత్స్యశాఖ ద్వారా మహిళా మత్స్యకారులకు భరోసా ఇచ్చేందుకు మున్సిపల్ పరిధిలోని మత్స్య పారిశ్రామికుల అభివృద్ధికి గాను చేపల వ్యాపారం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలో 10 లక్షల రూపాయల విలువ గల చేపల విక్రయ వాహనాల యూనిట్ ఏర్పాటుకు బెల్లంపల్లి, రాంనగర్, గోపాల్ వాడ (గాంధీ నగర్) మహిళా మత్స్యనహకార నంఘాలకు అవగాహన కల్పించడం జరిగిందని , అర్హత, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా మత్స్యకారులు ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒక బృందంగా ఏర్పడిన వారు నిబంధనలకు లోబడి ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. చేపల వ్యాపారం కొరకు 60 శాతం రాయితీ, లబ్దిదారుల వాటా 40 శాతంతో కూడి ఋణం అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 22, జనవరి 2020**

# కుసుమిస్తున్న కేసీఆర్ విప్లవాలు

'స్వీయఅస్తిత్వవే తెలంగాణకు శ్రీరామరక్ష' అని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అన్నారు. గత ఆరున్నరేళ్లుగా తెలంగాణ సాధించిన అభివృద్ధి జయశంకర్ సూత్రీకరణకు అద్దం పడుతోంది. ఆర్థిక స్వావలంబనే అస్తిత్వ పరిరక్షణకు మార్గమని నమ్మిన, నిరూపించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్. ఆయన నేతృత్వంలో తెలంగాణ ప్రగతియజ్ఞం నిరాటంకంగా కొనసాగుతోంది. పల్లెసీమలు సుభిక్షంగా ఉంటే, కులవృత్తులు వెలుగులు విరజిమ్మితే, నవీన విద్యావంతులు అభ్యుదయంలో అగ్రగాములుగా నిలిస్తే తెలంగాణ మరింతగా వృద్ధి చెందుతుంది. ఈ ప్రగాఢ విశ్వాసంతో నాలుగు విప్లవాల దిశగా తెలంగాణను కేసీఆర్ పయనింపచేస్తున్నారు. హరితవిప్లవం (-వ్యవసాయ వృద్ధి), శ్వేతవిప్లవం (పాలు, డైరీ ఉత్పత్తుల వృద్ధి), నీలివిప్లవం (మత్స్యసంపద వృద్ధి), పింక్ రివొల్యూషన్ (మాంసం ఉత్పత్తుల పెరుగుదల)తో తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతి కేసీఆర్ దార్శనికతకు జయపతాక. ఈ నాలుగు రంగాల్లో సాధించిన, సాధించబోయే వృద్ధి తెలంగాణ గ్రామీణ ఆర్థికవ్యవస్థను పట్టణాలతో సమానంగా తీర్చిదిద్దుతుందనడంలో సందేహం లేదు. ముందుచూపుతో, సద్భావనతో తెలంగాణ గ్రామీణ ప్రజలను ఆర్థికంగా పరిపుష్టం చేద్దామనే ప్రయత్నాలకు వక్రభాష్యం చెబుతూ 'గొర్రెలు, బర్రెలు ఇస్తే అభివృద్ధి జరుగుతదా' అని వికృత వాదాన్ని వినిపించిన వితండవాదులకు ఆ రంగాల్లో జరిగిన అభివృద్ధి కనువిప్పు కావాలి. ప్రస్తావిత నాలుగు విప్లవాలలో ప్రధానమైనది హరితవిప్లవం. అది మిగతా మూడు విప్లవాలకు ఆధారం. అదే సమయంలో తెలంగాణ సామాజిక ఆర్థిక వికాసానికి ఆదరువు. ప్రత్యేక తెలంగాణ సాకారమైన నేపథ్యంలో కేసీఆర్ చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రత్యేకించి గోదావరిని గ్రామీణానికి చేరువ చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు, దానిలో భాగంగా నిర్మించిన రిజర్వాయర్లు, వందలాదిగా తవ్విన కాలువల ద్వారా నిండిన నీటి వనరులు, మిషన్ కాకతీయతో బాగుపడ్డ చెరువులు, నవీకరించిన మధ్యస్థాయి ప్రాజెక్టులు, వందలాదిగా కట్టిన చెక్‌డ్యాంలు... వీటన్నిటి ద్వారా పెరిగిన సాగునీటి లభ్యత, పెరిగిన భూగర్భ జలసంపద తెలంగాణ మాగాణాన్ని రైతులకు సిరుల సంపదగా, హరిత తెలంగాణకు నెలవుగా మార్చింది. 2014%--%2015లో 72 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న పంటల ఉత్పత్తి 2019%--%2020 ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో 121 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. నీటి వనరులతో పాటు రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, మార్కెటింగ్, గిడ్డంగుల వ్యవస్థ పటిష్ఠత, వ్యవసాయ శాఖ పనితీరు హరిత తెలంగాణ సాకారానికి బాటలు వేశాయి. వ్యవసాయానికి తోడుగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు పెంచుకోవాలని పిలుపునిచ్చి ఆ దిశగా చేపట్టిన మరో విప్లవం శ్వేతవిప్లవం. కేసీఆర్ దార్శనికతకు మరో ఉదాహరణగా ఈ విప్లవం తెలంగాణలో నిశ్శబ్దంగా ముందుకెళుతున్నది. రాష్ట్రం ఏర్పాటు నాటికి 42 లక్షల టన్నులు ఉన్న పాల ఉత్పత్తి, 2019%--%-20లో 56 లక్షల టన్నులకు పైగా చేరింది. పాడి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సబ్సిడీ బర్రెల పంపిణీ ఈ అనూహ్య వృద్ధికి కారణం. మరోవైపు ప్రభుత్వ అధీనంలో నడుస్తున్న విజయ డైయిరీ రూ.30కోట్ల నష్టాలను పూడ్చుకొని, రూ.31 కోట్ల లాభాల్లోకి వచ్చింది. 75,000 రైతుకుటుంబాలు ఈ డెయిరీలో భాగస్వాములు. నిరుద్యోగ యువతకు డెయిరీ పార్లర్ల రూపంలో ఉపాధిని కల్పిస్తోంది. రూ. 250 కోట్లతో 8 లక్షల లీటర్ల సామర్థ్యంతో రంగారెడ్డి జిల్లా మామిడిపల్లిలో నిర్మించబోయే మెగా డెయిరీ రాష్ట్రంలో శ్వేతవిప్లవ ఫలితాలను ద్విగుణీకృతం చేయడానికి ఉపయోగపడుతుంది. తెలంగాణలో సంప్రదాయికంగా చేపల పెంపకం ద్వారా జీవించే వర్గాల స్థాయిని, అదే సమయంలో రాష్ట్ర ఆదాయాన్ని, అనుబంధరంగాల్లో ఉపాధిని పెంచగలిగే మరొక రంగం మత్స్యసంపద అభివృద్ధి. ఈ లక్ష్య సాధనకు ఉద్దేశించిందే నీలి విప్లవం. కేసీఆర్ నిర్దేశించిన ఈ విప్లవం రాష్ట్రంలో చేపల పెంపకాన్ని పరుగులెత్తిస్తున్నది. మత్స్యరంగం తెలంగాణలో 5 లక్షల కుటుంబాలకు ఉపాధిని కల్పిస్తోంది. 77 రిజర్వాయర్లు, 25,000కు పైగా చెరువులు, 5 లక్షల 72 వేల హెక్టార్లలో విస్తరించి ఉన్న నీటి వనరులు, ప్రత్యేకించి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రిజర్వాయర్లు, కాలువల నిర్మాణం మత్స్యసంపద దినదినాభివృద్ధికి పట్టుగొమ్మలుగా మారాయి. ఫిషర్‌మెన్ సొసైటీలకు రివాల్వింగ్‌ఫండ్ ఇవ్వటమే కాక, చేపల అమ్మకాల కోసం పరిశుభ్రమైన వసతులు కల్పించేందుకు రాష్ట్రంలో 84 చేపల మార్కెట్లు, 5 హోల్‌సేల్ మార్కెట్లు, రెండు శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం నిర్మిస్తోంది. నీలివిప్లవంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాలన్నీ తెలంగాణలో మత్స్యసంపద అభివృద్ధిని, తదనుగుణంగా ఆదాయాన్ని పెంచుతాయి. ఈ వరుసలోనే మరో విప్లవం పింక్‌విప్లవం. దీని ఫలితంగానే తెలంగాణ గత మూడేళ్ళలో మాంసం ఉత్పత్తుల పెరుగుదలలో గణనీయమైన వృద్ధి సాధించింది. గొల్ల కురుమల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం కేసీఆర్ చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం ఈ అభివృద్ధికి ఆధారం. 2012లో రాష్ట్రంలో కోటి పదిలక్షల గొర్రెలు ఉంటే 2019లో కోటితొంభైఒక్క లక్షలు, నేటి లెక్కల ప్రకారం రెండుకోట్లకు చేరింది. రాష్ట్రంలో 40 లక్షల మంది గొర్రెల పెంపకంపై ఆధారపడ్డారు. మాంసం వినియోగంలో జాతీయ సగటు 5.4 కేజీలుగా ఉంటే, తెలంగాణ రాష్ట్ర సగటు 9.2 కేజీలు. దేశంలోని మాంసం ఉత్పత్తుల వృద్ధిరేటు 6 శాతం కాగా, తెలంగాణ వృద్ధిరేటు 16.9 శాతం. ఐదు సంవత్సరాలలోనే 2.49 లక్షల టన్నుల మాంసం ఉత్పత్తి పెరిగింది. గొర్రెమాంసం ఉత్పత్తి 2017%--%18లో 1.58 లక్షల టన్నులు ఉంటే, ఒక్క సంవత్సరంలోనే 78 వేల టన్నుల వృద్ధితో 2018%--%-19లో 2.36 లక్షల టన్నులు అయింది. కరోనా విపత్తు వల్ల ఆదాయాలు తగ్గిన పరిస్థితులలో కేసీఆర్ ముందుచూపుతో చేపట్టిన ఈ బహుముఖ ప్రగతి సాధన విప్లవం తెలంగాణలోని వివిధ వర్గాలవారు ఆదాయ వనరులను సంరక్షించుకునేందుకు విశేషంగా తోడ్పడుతోంది. తెలంగాణ సామాజిక, ఆర్థిక రంగాలను ఉత్థాన దిశగా పరుగులెత్తించే ఒక నూతన అధ్యాయాన్ని లిఖిస్తోంది. కొన్ని రాజకీయ పక్షాలు అనుసరిస్తున్న విశృంఖలవాదం, విభజనతత్వం, వితండవాదం, రెచ్చగొట్టే ప్రసంగాలు అన్నీ ఉత్తుత్తి మాటలు మాత్రమే. తెలంగాణకు కావాల్సింది ఇవి కాదు. 'యాక్షన్స్ స్పీక్ లౌడర్ దేన్ వర్డ్స్' అన్నట్లుగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగి మరిన్ని రంగాలలో విప్లవాత్మక అభివృద్ధి జరగాలి. అన్ని వర్గాల వారి అభివృద్ధితో బంగారు తెలంగాణ ఆవిర్భవించాలి. కేసీఆర్ నేతృత్వంలో ఇదే మన లక్ష్యమవ్వాలి.

---

### రాజ్యాధికార అజెండా కై మన దళిత కవిసింహం విసిరిన బాణం

# "కొప్పోలు ఒంటినిట్టారి గుడిసె"

హైదరాబాద్(ప్రజాపాలన):

**రాజ్యాంగమే నా రక్షణ కవచం, అంబేద్కరుడే నా ఇంటి దీపం అని ఎలుగెత్తి చాటుతున్న మన దళిత కవి దిగ్గజం కొప్పోలు మోహనరావు.**

**"పట్టించు కుంటేనే కదా పట్టు చిక్కేది,**
**పోరు చేస్తేనే కదా అనుకున్నది సాధించేది"**

**అన్న జీవనసూత్రన్ని మదిలో నింపుకొని రాజ్యాంగమే నా రక్షణ కవచం,**



అంబేద్కరుడే నా ఇంటి దీపం అని ఎలుగెత్తి చాటుతున్న మన దళిత కవి దిగ్గజం కొప్పోలు మోహనరావు తన 65వ ఏట తెచ్చిన కవితా సంపుటే " కొప్పోలు ఒంటి నిట్టారి గుడిసె ". గత రెండు దశాబ్దాలుగా ఆయన లిఖిస్తున్న, సమాజాన్ని ప్రశ్నిస్తున్న కవితలు కాల్పనిక సాహిత్యమూ కాదు , కాలక్షేప బఠాని సాహిత్యం అసలే కాదు. మరి ఇంత కాలం ఆయన ఏం చేస్తున్నారు అన్న మీమాంస ఆయనంటే తెలియని వారికి రావొచ్చు. ఆయన ఊహా జనితమైన రచనలు కాకుండా జీవితం గురించి రాస్తున్నారు, ఉద్యమం గురించి రాస్తున్నారు,జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాల గురించి రాస్తున్నారు,భారతీయ సమాజంలో ఒక కవి తప్ప కుండా పట్టించుకోవాల్సిన కుల సమస్యల గురించి రాస్తున్నారు,ఎదిగి వచ్చిన పల్లె భవితవ్యం గురించి రాస్తున్నారు,దళిత జీవితంలో తగిలిన గాయాలను తడిమి చూసుకుంటున్నారు. కారంచేడు కిరాతకాన్ని గుర్తు చేసుకుంటూ అప్పటి గాయాలు ఇప్పటికీ సలుపుతూనే ఉంటాయి అంటారాయన,చరిత్రలో దళితులు కార్చిన కన్నీరుని ,దుఃఖాన్ని మర్చిపోలేని వ్యక్తిత్వం, దళిత సమస్యలపై పోరాటంలో, దళితులను సంఘటితం చేయడంలో నిబద్ధత గల కవి మన కొప్పోలు మోహనరావు. కారంచేడులో మృతవీరులు చిందించిన రక్తమే కదా ఇవ్వాళ దళిత కవుల కలాలలో సిరాగా సెలేస్తున్నది అంటారాయన. కొప్పోలు మోహనరావు చెప్పినట్లు "" గుఱ్ఱం ఎక్కాడని, గుడి మెట్లు తొక్కాడని, మామిడి కాయలు దొంగిలించాడని, మతం మారి సిలువ మెడలో వేసుకున్నాడని, గొడ్డు మాంసం తిన్నాడని ఇలా పెద్ద కారణాలు లేకుండానే దళితులపై దాడులు జరుగుతున్నాయి అంటారు మన కవి.""ఒక పక్క శ్రీను, ఒక జార్జిఫ్లాయిడ్ లాంటి వారిపై ఈ భూమి మీద ఎక్కడో ఒక చోట రెండు మామిడి కాయల కోసం ,నాలుగు సిగరెట్ పీకల కోసం , ఆమాటకొస్తే పిడికెడు బియ్యం కోసం బలిపశువులు అవుతున్నది ఒక్క దళితులే అన్నది నిర్మొహమాటంగా విస్పష్టం"". ఐతే కారంచేడు నుండే తిరుగుబాటు మొదలయ్యింది, ఉద్యమం ప్రారంభమయ్యింది,నీలిరంగు జెండాల రెపరెపలు మొదలయ్యాయి. ఎంతో మంది దళిత కవుల కలాలు గర్జించడం మొదలు పెట్టాయి, ఉద్యమం స్పష్టమైన దళిత రూపం తీసుకుంది. ఆ పరంపరలో వచ్చిన వేగుచుక్కే మన కొప్పోలు,దళిత సమస్యలపై పోరాడే,దళితులపై ఆధిపత్యాన్ని ధిక్కరించే ఈ కవికి ఆత్మవిమర్శ కూడా ఉండడం హర్షణీయం. ఆత్మవిమర్శ ఉంది కనుకనే "" అందివచ్చిన అరకొర అవకాశాల్ని అణగారినవారికి అందకుండా అందలాల్లో ఉండి కూడా తమకే చెందాలని అనుకునే దళితబూర్జువాలం అంటారాయన. అంతే కాదు వాడల్లో మట్టి,పచ్చి పేడ వాసనల్ని మర్చిపోయి చీకటి బారుల్లో మందు, సిగరెట్ పొగ కలగలసిన మత్తులో మునిగితేలుతున్నాం అని ఒప్పుకోవడం ఆయన నిజాయితీ కి నిదర్శనం.""నిజానికి ఈ అంతరంగ పరామర్శ ప్రతీ దళితుడికి,దళిత కవులకు ఉండి తీరాల్సిందే,మన కొప్పోలు కి ఈ లోచూపు ఉంది కనుకనే దళితుల్లో దళితులుగా ఇంకా మిగిలిపోయిన వారి గురించి,దళితేతర కులాల్లోని స్త్రీ లకంటే దళిత స్త్రీ మరింత దుఃఖాన్ని చవిచూడాల్సి వస్తుందని ముందే గుర్తించ గలిగారు "" పొద్దస్తమానం వంచిన నడుం ఎత్తకుండా నాట్లు వేసి వచ్చిన ఆ ఇల్లాలు ఇంట్లో అన్నం వండుతూనే బిడ్డకు పాలిస్తుంది అంటూ తీగకు చుట్టిన ముళ్ల తో పోల్చడంలో, అమ్మతనాన్ని చేతగానితనంగా అపార్థం చేసుకున్న నా అఘ్యణాన్ని మన్నించు అని భార్యను వేడుకునే కొప్పోలు లాంటి కవులు చాలా అరుదు.""ప్రపంచం మొత్తం ఒక కుగ్రామం అయిపోయి పల్లెతనం కోల్పోయి దుఃఖితులైన కవులల్లో మన కొప్పోలు కూడా ఒకరు, ఇప్పుడు మన పల్లెమొత్తం అణువణువు ఎన్ కౌంటర్ జరిగినఅడవిలా విషాదగీతం ఆలపిస్తున్నట్లుగా ఉందంటూ అద్భుతంగా వర్ణించగల్గడంలో ఆయన కు ఆయనే సరిసాటి .రాజ్యాధికారం కోసమే నా ఈ పయనం అంటూ సాగిపోతున్న మన కొప్పోలు గారి వెంట అడుగులో అడుగు వేసుకుంటూ నీలిజెండా ఎగిరిద్దామా.

---

# స్నేహతత్వమే భారత దౌత్యసూత్రం



కొవిడ్ నేపథ్యంలో చాలా ముఖ్యమైన విషయాలు అనేక దేశాల్లో మరుగున పడ్డాయి. ఇంతకు మునుపు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా భారతదేశంలో విదేశాంగ వ్యవహారాలు ప్రాముఖ్యాన్ని కోల్పోలేదన్నది నిర్వివాదాంశం. ఇప్పటికీ ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం విదేశాంగ సమస్యల మీద సరియైన దృక్పథంతోనే వ్యవహరిస్తున్నదని చాలా మంది నిపుణులు అభిప్రాయపడుతూ ఉన్నారు. కానీ చైనా, పాకిస్థాన్ సంబంధాలు మరింత బలపడ్డాయని, అవి మన దేశానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని నిన్న గాక మొన్న మన సైనికాధికారులు చెప్పడం పరిగణనలోకి తీసుకోవాల్సిన అత్యంత ముఖ్యమైన అంశంగా భావించక తప్పదు. అమెరికాలో జరిగిన ఎన్నికలు ప్రపంచ రాజకీయ చిత్రపటాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. యూరప్ దేశాలు అమెరికాలోని రాజకీయ అస్థిరతను గమనించి చైనాకు దగ్గరవుతున్న సూచనలు బహిర్గతమవుతున్నాయి. పెట్టుబడుల విషయంలో కొన్ని ఆర్థిక ఒడంబడికలకు సైతం సిద్ధపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో చైనా అంతర్జాతీయంగా దూరంగా పెట్టబడిన దేశం కానే కాదు. 'ఐరన్ వాల్' దానంతట అదే విచ్ఛిన్నమవుతున్నది. ఆర్థికంగా బలపడిన దేశాలు రెండు చేతులా చైనాను కావిలించుకొనే ప్రయత్నంలో ఉండడం ఈ నూతన సంవత్సరం మొదట్లో కనిపిస్తున్న గణనీయమైన మార్పు అని చెప్పక తప్పదు. లడక్ తూర్పు భాగాన జరిగిన సంఘటనల వల్ల మన దేశం చైనాతో ఇబ్బందుల ఇరకాటంలో పడిన మాట వాస్తవం. నేపాల్ లాంటి దేశం కూడా నిన్న మొన్నటి వరకు దౌత్యపరంగా మనతో అంటీ ముట్టనట్టుగా వ్యవహరించడం చికాకు కలిగించే అంశమే. అయితే ఆ దేశం కొవిడ్ వ్యాక్సిన్ సరఫరా విషయంలో మనతో స్నేహసంబంధాలను మెరుగుపరచుకొనే దిశలో కదిలిరావటం శుభపరిణామంగా భావించాలి. కొన్ని సందర్భాల్లో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో, బలమైన దేశంగా నైతిక విలువలకు ట్రేడ్‌మార్క్‌గా వెలిగిపోయింది. సమదూరం పాటిస్తూ, బలహీన స్థాయిలో ఉన్న దేశాలకు ఆసరాగా నిలిచే ఆదర్శ దేశంగా పేరు తెచ్చుకుంది. ఇప్పుడు ఆ పరిస్థితి ఉందా అన్నది ప్రశ్నార్థకమే. దానిని స్వయంకృతాపరాధమని భావించటం సమంజసం కాదు. అంతర్జాతీయంగా అనేక మార్పుల వల్ల ఆ పరిస్థితి సంభవించి ఉండవచ్చు. అలీన దేశంగా ఉన్నప్పుడు కూటమి కట్టిన దేశాలు కూడా మనకు దగ్గర కావడానికి ప్రయత్నించాయన్నది ఒకనాటి మాట. చైనా మన భూభాగాన్ని కొంతమేర ఆక్రమించుకుని కయ్యానికి కాలుదువ్వినప్పుడు అమెరికా ఒక్కటే కాదు, కమ్యూనిస్టు దేశమైన రష్యా సైతం గుట్టుగా నచ్చచెప్పడానికి సిద్ధపడడం దౌత్యపరమైన విజయంగానే చెప్పుకోవచ్చు. పాకిస్థాన్‌తో మన సంబంధాలు దెబ్బతిన్నప్పుడు ఇస్లాం దేశాలు జాగ్రత్తగా వ్యవహరిస్తూ సమదూరం పాటించడానికి, మనకు దూరం కాకుండా ఉండడానికే ప్రయత్నించాయి. అభివృద్ధిపరంగా మన దేశం సాధించిన విజయాలు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో బలపడిన తీరు, రాజకీయ స్థిరత్వం అప్పుడు మనకు కలిసివచ్చాయి. ప్రస్తుతం మన దేశానికి సార్క్ కూటమి దేశాలతోను, అలీన వ్యవస్థలోని దేశాలతోను దూరం ఏర్పడింది. అది కావాలని చేసుకున్నది కాదు కానీ, పరిస్థితులు అలా పరిణమించాయని, ముఖ్యంగా దౌత్య విషయాల్లో అమెరికా వైపు మొగ్గు చూపుతున్నామనే అభిప్రాయాన్ని ప్రపంచదేశాల్లో కలిగేటట్లుగా మనదేశం వ్యవహరించిందని నిపుణుల ఆలోచన. అంతేకాదు అనేక అంతర్జాతీయ వ్యవస్థలు, ముఖ్యంగా ఆర్ఐసి (రష్యా, ఇండియా, చైనా) ఆర్‌సిఇపి (రీజనల్ కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్) కూడా మనదేశంతో సఖ్యత పాటిస్తున్న దాఖలాలు కనపడడం లేదు. ఆసియా దేశాలు చాలాకాలం భారతదేశానికి వెన్నుదన్నులు సమకూర్చాయి. కానీ మన అతి నమ్మకం దౌత్య నిపుణుల వైఫల్యం వల్ల నేపాల్, శ్రీలంక, ఇరాన్, బంగ్లాదేశ్ వంటి చిరకాల మిత్రదేశాలు కూడా ఇప్పుడు దూరమవుతాయా అన్న భయం కలుగుతున్నది. చైనా కొవిడ్ సమస్యను అధిగమించి, భారతదేశం కంటే ఆర్థికంగా బలమైన దేశంగా ప్రకటించుకుంటోంది. మరోవైపు అనేకసార్లు 'వాస్తవాధీన రేఖ' నిబంధనలను అతిక్రమిస్తూ సైనికపరంగా కూడా బలంగా ఉన్నాననే సంకేతాలు దృఢంగా ఇస్తున్న ఈ తరుణంలో అమెరికా బలహీనపడటంతో మనకు నమ్మకస్తుడైన స్నేహితుడు లేకుండా పోయాడా అనే భయం కలుగుతున్నది. నిజానికి చాలా దేశాలు భయం వల్లో, ఆర్థిక వెసులుబాటు కోసమో చైనా వైపు మొగ్గుచూపుతున్నాయి. అమెరికా బలహీనం కావడం, రష్యా బలపడకపోవడం, పాకిస్థాన్ చైనాకు మరింత దగ్గరకావడం, ఆసియాలోని దేశాలు తటస్థ వైఖరి అవలంబించడం, పొరుగుదేశాలు ఇంతకు మునుపులా స్నేహభావంతో ఉండకపోవడం, మనదేశాన్ని దౌత్యపరంగా, విదేశీ వ్యవహారాల్లో బలహీనంగా చిత్రీకరిస్తున్న కారణాలుగా కనపడుతున్నాయి. ఇప్పటికీ మించిపోయింది ఏమీ లేదు. మనదేశం ఇంకా బలంగా నిలబడి ఉండటానికి కారణం ప్రజాస్వామ్యం దృఢంగా వేళ్లూనుకుని ఉండడం వల్లనే. ఆ పునాదులను బలహీనపరచుకోకూడదు. దురదృష్టవశాత్తు రాజకీయపార్టీలు అంతర్గత కుమ్ములాటల మీదనే దృష్టిపెట్టి, తమను అనైతికంగానైనా సరే బలపరచుకోవడానికే అన్ని శక్తులూ ధారపోస్తున్నాయి. ఒక ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడిని అంతర్జాతీయ సమావేశంలో నాయకత్వం వహించడానికి పంపిన ఘనత మనదేశానిది. రాజకీయంగా సరిహద్దులు అంతర్గతమే. దేశం బయట అందరూ ఒకటే. ప్రస్తుతం ఆ సంకేతం పంపడం చాలా అవసరం. కుల, మత భేదాలను పెట్రేగిపోనివ్వకూడదు. నాయకులు స్టేట్స్‌మెన్‌గా ఎదగాలి. ప్రజల బాగోగుల కోసం ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజలను భాగస్వాములుగా చేయడం మరచిపోయాయి. ఎన్నికల వరకే వారి పాత్రను పరిమితం చేశాయి. నిజానికి ఎన్నికల వరకే నాయకులు పరిమితం కావాలి. సుపరిపాలన అనేది చర్చల ద్వారా, అభిప్రాయాలను సామరస్య ధోరణిలో గౌరవించుకోవడం ద్వారా, మూలస్తంభాలైన, లెజిస్లేచర్, జ్యుడిషియరీ, ఎగ్జిక్యూటివ్‌ను మరింతగా బలపరచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. అప్పుడే రచ్చ గెలవడం సులువవుతుంది. అన్ని దేశాలు మనకు సమానవే. స్నేహాన్ని ఆయుధంగా మలచుకునే ప్రణాళికలు, రాజనీతిజ్ఞులు, దౌత్యవేత్తలు ఇప్పుడు మనకు ఎంతగానో అవసరం. పాత పద్ధతులు కొన్నిటిని స్వాగతించడంలో తప్పులేదు. మొదట ప్రాంతాలవారీగా స్నేహతత్వాన్ని అలవరచుకుందాం. తర్వాత దేశాలవారీగా స్నేహితులను దగ్గరకు తీసుకుందాం. శాశ్వతశత్రువులు ఎప్పుడూ ఉండరు. చిరకాలం నిలిచేది నిజాయితీతో నిండిన మిత్రత్వమే!



## రెండో విడత గొర్రెలు పంపిణీ చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

జగిత్యాల, జనవరి 21 (ప్రజాపాలన):జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్ లో రెండో విడత గొర్రెలను లబ్దిదారులకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంత్రి కొప్పుల ఈశ్వర్ పంపిణీ చేశారు. తలసాని మాట్లాడుతూ గొల్ల కూర్మస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని గొర్రెలకు తప్పకుండ భీమా చేసుకుంటే ఏ కరణంచేతనైన మరణిస్తే వాటి స్థానంలో మరో గొర్రెను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గొల్ల కూర్మస్తులు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత కలెక్టర్ రవి ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్ డా. సంజయ్ కుమార్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్వాగతం పలికిన నాయకులు



జగిత్యాల, జనవరి 21 (ప్రజాపాలన):జగిత్యాల, జనవరి 21 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవు జగిత్యాలకు చేరడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి తలసానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి హరిచరన్ రావు తదితరులు స్వాగతం పలికారు.

## గుల్లకోట సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్ కుమారుని ఆశీర్వదించినతెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్, జనవరి 21(ప్రజాపాలన) : వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామం సర్పంచ్ స్వరూప తిరుపతి కుమారుని నామకరణం మహోత్సవానికి బుధవారం రోజు విచ్చేసి చిన్నారి బాబును సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశీర్వదించారు. బాబుని ఎత్తుకొని నామకరణం చేసి ఆశీర్వదించి నందుకు పొన్నం స్వరూప తిరుపతి గౌడ్ మంత్రి ఈశ్వర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.పీ.పీ కూనమల్ల లక్ష్మీ లింగయ్య, జెడ్.పి.టి.సి.బి సుధారాణి రామస్వామి,తె.రా.స ప్రధాన కార్యదర్శి సింహాచలం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జెడ్పిటిసిల సంఘం ఉప అధ్యక్షులుగా వెల్గటూర్ జెడ్పిటిసి బి.సుధారాణి



వెల్గటూర్, జనవరి 21 (ప్రజాపాలన). తెలంగాణ జెడ్ పి టి సి ల సంగం ఎన్నికలు బుధవారం రోజు తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యాలయంలో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జెడ్ పి టి సి బి సుధారాణి సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన బెల్లం శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన రాష్ట్ర జడ్పీటీసీ ల సదస్సులో ఎన్నుకున్నట్లు తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బి .సుధారాణి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర జడ్పీటీసీల సంఘం ఉపాధ్యక్షులు గా నియమించిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సుధారాణి రామస్వామి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సహకరము అందించిన కృతజ్ఞతలు తెలియజేశారు. జడ్పీటీసీ ల హక్కులు కాపాడేందుకు మరియు నిధులు విధుల విషయాల్లో కూడా సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం లో తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు నరేందర్ మాజీ ఎమ్మెల్యే నగేష్, ఉపాధక్షులు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిద్దార్థ, శ్రీశైలం,వివిధ జిల్లాల జడ్పీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం





బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకుడు పెద్ద బావి సమరసింహా రెడ్డి తనయుడు టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నాగ నందీశ్వర్ రెడ్డి తో కలిసి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కార్యాలయం లో కాషాయం కండువా కప్పుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్... కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకులు టిఆర్ఎస్ పెద్ద బావి సమరసింహా రెడ్డి మాట్లాడుతూ..... మంత్రి సబితా ఇంద్రారెడ్డి హయాంలో పార్టీ సీనియర్లకు, కార్యకర్తలకు సరైన గౌరవం దక్కడం లేదన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నా కుమారుడు అయినటువంటి పెద్దబావి నాగనందీశ్వర్ రెడ్డి... సైతం తన పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరినమన్నారు. ఎన్నో ఏళ్లుగా సబితమ్మ వెంట నడిచిన తన కుటుంబ సభ్యులకు, పార్టీ కండువాలు మోసిన యువతకు టీఆర్ఎస్ లో సరైన ప్రాతినిధ్యం ఇవ్వటం లేదని ఆరోపించారు. అందువల్ల టీఆర్ఎస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన మన్నారు. ఈసారి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో అందెల శ్రీరాములు నాయకత్వంలో కాషాయం జెండా రెపరెపలాడుతుందన్నారు. బిజెపి నేతలు మాట్లాడుతూ... ఎవరైనా ఎప్పుడైనా రావచ్చు పార్టీ నియమ నిబంధనల ప్రకారం గా గౌరవ మర్యాదలు ఉంటాయి, భారతీయ జనతా పార్టీ కుటుంబ పార్టీ కాదని హెచ్చరించారు. ప్రజల కోసం పాటుపడేది. అదేవిధంగా పార్టీ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు బాష, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యాదీశ్, మహేశ్వరం బీజేపీ కన్వీనర్ ధీరజ్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, పిట్ట ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, నడికుడి యాదగిరి, జీఎస్ దొడ్డి మల్లికార్జున్, బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగుడెం రామకృష్ణారెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో అధ్యాపక రిజర్వేషన్లు యధాతధంగా ఉండాలి

**టి.ఎ.వై.ఎన్ ప్రధాన కార్యదర్శి ముల్కల్ల గంగారాం**



వెల్గటూర్, జనవరి (ప్రజాపాలన) : కేంద్రీయ ఉన్నత విద్యా సంస్థల్లో అధ్యాపకులకు రిజర్వేషన్లు యధాతథంగా ఉండాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్కల్ల గంగారం అన్నారు. దళితుల కోసం రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరిచిన రిజర్వేషన్ విధానాన్ని యధాతధంగా ఉంచాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్గటూర్ మండల కేంద్రంలో గురువారం రోజు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ఆయన అన్నారు. నేటి జనాభా ప్రాతిపదికన ఎస్.సిలకు 15 శాతం నుండి 22శాతం కు మరియు ఎస్టీలకు 7 శాతం నుండి 12 శాతానికి బీసీలకు 55 శాతం రిజర్వేషన్లు పెంచాలని అదేవిధంగా మైనార్టీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ప్రైవేట్ రంగాలలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 23న కరీంనగర్ పద్మనాయక కల్యాణ మండపంలో తెలంగాణ ప్రజా సంఘాలు మరియు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో తలపెట్టిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా దళితులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిర్ర గంగాధర్, మండల శాఖ అధ్యక్షులు బోయిన సతీష్, ప్రధాన కార్యదర్శి పాడిదం వెంకటేష్, ఉపాధ్యక్షులు తాడికొండ రమేష్,ఆరెల్లి మహేష్, ధర్మపురి నియోజకవర్గ ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు అరికిల్ల మహేష్, వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షులు అరికిల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులకు లయన్స్ క్లబ్ గొడుగులు వితరణ

లైన్స్ క్లబ్ అధ్యక్షులు మద్ది మురళి, ప్రధాన కార్యదర్శి వైద్య వెంకటేశ్వర్లు

వెల్గటూర్, జనవరి 21(ప్రజాపాలన): లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్ పర్సన్ సామ ఎల్లారెడ్డి జన్మదిన సందర్భంగా వెల్గటూర్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వెల్గటూర్ మండలకేంద్రములో గొడుగులు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మద్ది మురళీధర్,ఉపాధ్యక్షులు సిరిపురం తిరుపతి, నోములవెంకట్రెడ్డి, కార్యదర్శి వైద్య వెంకటేశ్వర్లు,కోశాధికారి గట్ల.రాజేందర్,పిఆర్వో నక్క సురేష్, బండారి చంద్రమౌళి, మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా వెల్గటూర్ గంగపుత్రులఅరెస్ట్



వెల్గటూర్, జనవరి 21(ప్రజాపాలన). : మండల కేంద్రంలోని గంగపుత్రులను ముందస్తుగా అరెస్టు చేసిన వెల్గటూర్ పోలీసులు. ఇటీవల మంత్రి శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యలకు నిరసన తెలుపుతున్న తెలంగాణ గంగపుత్రులు చెరువుల పై పూర్తి బాధ్యతలు మాకే ఉండాలని నిరసన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంత్రి శ్రీనివాస్ యాదవ్ జగిత్యాల్ పర్యటన అడ్డుకుంటారని భావనతో అరెస్టు చేశారు అని వెల్గటూర్ మండల గంగపుత్ర సంఘం అధ్యక్షులు బండమీద గోపి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల నుండి పదిమంది,గొల్లపల్లి మండలానికి చెందిన ముగ్గురి ని అరెస్టు చేసి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు మాజీ సర్పంచ్ బండమీద ముత్తయ్య పేర్కొన్నారు. శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యలతో గంగపుత్రులకు జీవనోపాధికి కష్టంగా ఉంటుందని నిరసన కార్యక్రమాలుచేస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్ట్ అయినవారిలో గుమ్ముల సతీష్ మార్కెటింగ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రమేష్ జగిత్యాల్ జిల్లా కేంద్రం నుండి ఆరు ముళ్ళ పవన్ మరియు పల్లికొండ రాజన్న,గుమ్ముల అంజయ్య,గొల్లపల్లి మండలం నుండి నాగులచందు, నాగుల సురేందర్ లను స్టేషన్ కు తరలించారు. మధ్యాహ్నం తర్వాత అందరిని వదిలి పెట్టడం జరిగింది గోపి తెలిపారు.

# విద్యార్థినికి రూ24 వేల ఆర్థిక సహాయం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21(ప్రజాపాలన): ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఎవరి బతుకులు వారు చూసుకోవడమే కష్టంగా మారుతున్న ఈ పరిస్థితులలో జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడలో నివాసముంటున్న విద్యార్థిని బీఈడీ ఫీజు కట్టలేని పరిస్థితి లో ఉండి చదువు మానేయాల్సిన పరిస్థితి తలెత్తిన నేపథ్యంలో పట్టణంలోని బ్రాహ్మణవాడ కు చెందిన కొందరు దాతలు స్పందించి గురువారం విద్యార్థిని ఇంటికి వెళ్లి రూ 24 వేల ఆర్థిక సహాయాన్ని అందించిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న కనపర్తి ముత్తయ్య, సుగుణ రాణి ల, కుమార్తె సుప్రియ బీఈడీ లో సీటు సంపాదించింది. అయితే కళాశాలలో ఫీజు చెల్లించడానికి 24 వేల రూపాయలు లేకపోవడంతో చదువు మానేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీనితో పరిస్థితి తెలుసుకున్న కొందరు దాతలు గురువారం ఆ మొత్తాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారికి విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి ఆర్థిక సహాయం అందజేసిన వారిలో వైరాగాడే ప్రతాప్, మంతెన రవీందర్, తణుకు సాయి శ్రవణ్, వారణాసి శ్రీనివాస్ రావు, నిమ్మ కంటి మహేష్, తదితరులు ఉన్నారు.

## బడంగ్ పేట్ కార్పొరేషన్ తెరాస అధ్యక్షుని జన్మదిన వేడుకలు





బాలాపూర్ : ప్రజాపాలన : బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడా మాజీ సర్పంచ్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ అభిమానులు కార్యకర్తలు యువకులు పెద్ద సంఖ్యలో వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మల్గిరి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల కు అండదండగా ఉన్న టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాతృదేవోభవ ఆశ్రమంలోని అభాగ్యులకు అన్నదానం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తె.రా.స అధ్యక్షులు రామిడి రాంరెడ్డి తనను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నా పుట్టినరోజు అనాధ ఆశ్రమ అభాగ్యుల మధ్య జరుపుకున్నందుకు మనస్సు కు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామిడి రాంరెడ్డి, మలగిరి శ్రీపాల్ రెడ్డి, మీర్ పేట్ కార్పొరేషన్ వర్కింగ్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ కామేశ్వరి రెడ్డి, కమలాకర్, ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి, ఆశ్రమసిబ్బంది, మరియు తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో 143 సిబ్బందికి కరోనా టీకా వినియోగం

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్**



వెల్గటూర్, జనవరి 21(ప్రజాపాలన) : వెల్గటూర్, అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరుణ వైరస్ టీకా విజయవంతంగా ముగించిన ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్దేశించిన కరోనా టికాను114 మందికి పీక వినియోగించాలని నిర్దేశించారు. ఇందులో భాగంగా 87 మంది టీకా వినియోగించుకున్నట్లు డాక్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 27 మంది సిబ్బందికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారుల సహకారముతో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అంబారిపేట ప్రభుత్వ వైద్యశాలలో 76 మంది సిబ్బందికి కారొనా టికా ఇవ్వాలని నిర్దేశించారు అని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా 56 సిబ్బందికి పీక వినియోగించినట్లు ఆయన తెలిపారు.20 మంది సిబ్బందికి తదుపరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత వినియోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ధర్మపురి సి.డి.పి.ఓ మనమ్మా, సూపర్వైజర్ విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ ప్రభాకర్, తిరుపతి, గౌడ్ హెల్త్ సూపర్వైజర్ విజయలలిత, ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, శేఖర్, సూపర్వైజర్ జయమని, జ్ఞాన లత, స్టాఫ్ నర్స్ అపరాజిత అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తీర్ణానికి మేయర్ విలేకరుల సమావేశం








బాలాపూర్: ప్రజాపాలన : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో గురువారం నాడు కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్లు బడంగ్ పేట్ కమాన్ నుండి నాదర్గుల్ గవర్నమెంట్ స్కూల్ వరకు రోడ్డు విస్తీర్ణ గురించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..... ఎజెండా కౌన్సిలింగ్ మీటింగ్ లో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు ఏకపక్షం తో ఆమోదం పలికారు. ఏడు కోట్ల యాభై లక్షలు వ్యయంతో (7.50) బడంగ్ పేట్ కమాన్ నుండి-నాదర్ గుల్ గవర్నమెంట్ స్కూల్ వరకు, సోమవారం నుండి రోడ్డు విస్తీర్ణ మార్కింగ్ పనులు నిర్వహిస్తారని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తీర్ణం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. కావున ప్రజలు నాయకులు సహకరించి రోడ్డు విస్తీర్ణానికి సహకారాన్ని అందించాలని కోరారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి గారు 150 మిటర్ల రేడియల్ రోడ్డుకు ఆమోదం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి అదేశానుసారంగా గతంలో జరిగిన కౌన్సిల్ మీటింగ్ ప్రస్తుత నగరాలు అభివృద్ధి చెందుతున్న తరుణంలో జనాభా పెరుగుతున్నారు. మనం కూడా ఒక అడుగు ముందుకు వేసి మన కార్పొరేషన్ ని అభివృద్ధి చేసుకోవలని ప్రజా సౌకర్యాలు కూడా పెరుగిపోతున్న సందర్భంగా రోడ్డు వెడల్పు చేసి సుందరంగా తయారుచేసుకోవాలినీ ప్రజలు అభివృద్ధి కి సహకరించాలని ప్రజలని ఆమె కోరారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, కార్పొరేషన్ డీఈఈ అశోక్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, సుర్గంటి అర్జున్, ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, గుడెపు ఇంద్రసేన, బంగారు అనిత ప్రభాకర్, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి మమతా కృష్ణ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, గౌర శ్రీనివాస్, రామోజి అమితా శ్రీశైలం చారి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, జెనిగే భారతమ్మ కొమరయ్య, శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగడ మృతి పట్ల బార్ బార్ అసోసియేషన్ సంతాపం



సత్తుపల్లి, జనవరి 21, ప్రజాపాలన :సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రి ప్రగడ సత్యనారాయణ మృతి పట్ల మధిర బార్ అసోసియేషన్ ప్రగాఢ సంతాపం కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసింది. ఈ మేరకు సీనియర్ న్యాయవాదులుదేవరపల్లి సుబ్రహ్మణ్యం వాసంశెట్టి కోటేశ్వరరావు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు దిరిశాల జగన్మోహన్ రావు. కావూరి రమేష్ పళ్ళ పోతుల కృష్ణారావు రమేష్ తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు. అకాల మృతి చెందిన న్యాయవాది సత్యనారాయణ సత్తుపల్లి బార్ అసోసియేషన్ కు అనేక సేవలు చేశారని వారి లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకకు హాజరైన నాగేశ్వరరావు రాణి



మధిర,జనవరి 21, ప్రజాపాలన :మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో వార్డు మెంబర్ మడుపల్లి కొండలరావు కుమార్తెల పుష్పాలంకరణ వేడుక హాజరై ఆశీర్వదిస్తున్న ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లవరం ఎంపీటీసీ మందరపు నాగేశ్వరరావు రాణి గారు సిపిఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పెదప్రోలు వెంకటేశ్వరరావు చింతల గోపి.

## మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తాం

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( ప్రజాపాలన ) : మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ తెలిపారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మున్సిపల్ పరిధిలోని 32వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శివరాం నగర్ కాలనీలో రూ.5 లక్షల 30 వేలతో ఒక సిసి రోడ్డు, రూ.2 లక్షల 70 వేలతో మరొక సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు, ఏఈ రాయుడు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సామ సత్తిరెడ్డి దిన కర్మకు... మాజీ ఎమ్మెల్యే టీకేఆర్

బాలాపూర్: జనవరి 21, ప్రజాపాలన :మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం కొత్తగూడా చౌరస్తా గల సామ నరసింహ రెడ్డి గార్డెన్ నందు కీర్తిశేషులు సామ సత్తిరెడ్డి గారి ఏకాదశి దిన కర్మ కు (పెద్దకర్మ) మహేశ్వరం నియోజకవర్గం మాజీ తీగల కృష్ణారెడ్డి హాజరయ్యారు.



## ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి



మధిర,జనవరి 21, ప్రజాపాలన : ప్రభుత్వం విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా తరగతులు ప్రారంభించు సమయంలో వాళ్లకు అనుకూలంగా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని %ూ×ాఖీ% ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా నిబంధనలు పాటిస్తూ పాటిస్తూ విధిగా విద్యార్థులు భౌతికంగా దూరం పాటిస్తూ శానిటైజర్ మాస్కులు పాటించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు ఉచితంగా మాస్కులు పంపిణీ చేయాలని ఆయన అన్నారు పాఠశాల కళాశాల ఫిబ్రవరి 1న నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో గత ఏడు నెలలుగా పాఠశాల కళాశాల వసతి గృహాలు గురుకులాల్లో మూతపడి ఉన్నాయి కావున రోజువారి నిర్వహణ లేకపోవడం వలన అసౌకర్యం గా మారాయన్నారు గురుకులాలు లో సుమారుగా విద్యార్థులు 500 పైగా విద్యనభ్యసిస్తున్న టే కనీసం వసతులు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విద్యార్థులకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో అదేవిధంగా ఆరు బయటనే చెట్ల కింద విద్యార్థులు విద్య అభ్యసించే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేసి జిల్లా వ్యాప్తంగా పాఠశాల కళాశాలలో నైట్ వాచ్ మెన్ ను స్కావెంజర్ అటెండర్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## అన్న వితరణ



మధిర,జనవరి 21, ప్రజాపాలన : మధిర వాస్తవ్యులు రామ పాన్ షాప్ శ్రీ కీ.శే. సిద్దంశెట్టి రామారావు గారి జ్ఞాపకార్థం సందర్భంగా వారి కుమారుడు సిద్దంశెట్టి వెంకటేశ్వరరావు (కొండ) గారు మరియు వారి కుటుంబ సభ్యులు ఈరోజు డా. వసంతమ్మ గారి మానసిక దివ్యాంగుల సేవాసదనము ప్రత్యేక పాఠశాల వసతిగృహం నందు అన్న వితరణ చేసినారు.

## మాదిగ జెఏసి పట్టణ అధ్యక్షునిగా సిహెచ్.ప్రభాకర్ నియామకం

### జిల్లా మాదిగ జేఏసి అధ్యక్షుడు ఈదనోల్ల రాజు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( ప్రజాపాలన ) : మాదిగలను వర్గాల వారీగా విభజించాలని జిల్లా మాదిగ జెఏసి అధ్యక్షుడు ఈదనోల్ల రాజు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో వికారాబాద్ పట్టణ మాదిగ జేఏసి కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డాక్టర్ పిడమర్తి రవి ఆదేశం మేరకు మాదిగ జెఏసి వికారాబాద్ పట్టణ కమిటీ అధ్యక్షునిగా సిహెచ్.ప్రభాకర్ ను నియమించడం జరిగిందని అన్నారు. మాదిగలను ఎ, బి, సి, డిల గ్రూపులుగా విభజించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు సిహెచ్.ప్రభాకర్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవీ బాధ్యతలు అప్పగించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల హక్కుల కొరకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఖమ్మం జిల్లా బిజెపి కమిటీ కార్యవర్గ సభ్యులుగా కుంచం కృష్ణారావు



మధిర,జనవరి 21, ప్రజాపాలన :ఖమ్మం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుల మధిర పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వికాస తరంగిణి మధిర శాఖ చైర్మన్ కుంచం కృష్ణారావు ఖమ్మం జిల్లా బిజెపి కమిటీ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈరోజు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారు నియామక పత్రాన్ని కుంచం కృష్ణారావుకు అందించారు. కుంచం కృష్ణారావు 2000 సంవత్సరం నుంచి 2005 సంవత్సరం వరకు మధిర పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా కుంచం కృష్ణారావు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో జిల్లా కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మరియు రాష్ట్ర కిసాన్మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు సహకరించిన బిజెపి జిల్లా కార్యదర్శి మర్సకట్ల స్వర్ణాకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిలువేరు సాంబశివరావు బిజెపి మధిర పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, పెరుమాళ్ళపల్లి విజయరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, దోసపాటి వెంకట నాగ సోమేశ్వరరావు, కొప్పురావూరు రామ యోగేశ్వరరావు, కోనా నరసింహారావు, ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు గార్లకు మరియు నాకు సహకరించిన జిల్లా బిజెపి పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. వీరి నియామకం పట్ల పట్టణ బిజెపి నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## వాహనదారులు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( ప్రజాపాలన ) : వాహనదారులు తప్పకుండా సేఫ్టీ రుల్స్ పాటిస్తూ ప్రమాదాలకు గురికాకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ సూచించారు. గురువారం రవాణా శాఖ కార్యాలయ ఆవరణలోని 32 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు 2021లో భాగంగా వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణం ఎంతో విలువైనదని, తమ వాహనాలను అతివేగంగా నడపకూడదని సూచించారు. వాహనదారులు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి బుక్ కలిగి ఉండాలిలని, దీనితో పాటు వాహనాలు నడిపేటప్పుడు కచ్చితంగా సీటు బెల్ట్ , హెల్మెట్ ధరించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


## ఫిబ్రవరి ఒకటి నుండి పాఠశాలలు ప్రారంభం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( ప్రజాపాలన ) : ఫిబ్రవరి ఒకటి నుండి పాఠశాలలు ప్రారంభమవుతాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లిలోని పాఠశాలల ముందస్తు తయారీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రాష్ట్రంలో ఫిబ్రవరి 1నుంచి 9వ తరగతి నుండి పై తరగతులు ప్రారంభం కానున్నాయని అన్నారు. విద్యార్థులకు 1920-21 విద్యా సంవత్సరం నష్టపోరాదనే ఉద్దేశ్యంతో సిఎం కేసిఆర్ ఆదేశాల మేరకు తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. అలంపల్లిలోని ఉర్దూ మీడియం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పర్యటించి పరిశుభ్రత, శానిటైజర్ వంటి మౌలిక వసతులను పర్యవేక్షించారు. విద్యార్థులను పాఠశాలకు పంపాలా వద్దా అనే తుది నిర్ణయం మాత్రం తల్లిదండ్రులదే అన్నారు. హాజరయ్యే విద్యార్థులు మాస్క్ ధరించటంతో పాటు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు రామస్వామి, మేక పావని, కిరణ్ పటేల్, అనంత్ రెడ్డి, ఎంఈఓ బాబూసింగ్, నాయకులు చిగుళ్ళపల్లి రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికల రోజు కూలీ కనీసం రూ.300 ఇవ్వాలి



మధిర,జనవరి 21, ప్రజాపాలన :తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మందా సైదులులిబి మండలం లో పలు గ్రామాలు లో వ్యవసాయ కూలీలు కనీస వేతనం రాక తీవ్ర యిబ్బందులు పడుతున్నారని నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి ఆయన కూలీల కూలీ మాత్రం పెరగక పోవటం వల్ల కూలీలు తమ అవసరాలకోసం అప్పులు చేసి తీర్చలేని ఆర్థిక దుస్తితి లో వున్నారని అన్నారు కూలీలు కనీస వేతనం 300రు యివ్వాలని గత 15 రోజులుగా ఆందోళన చేస్తున్న అధికార్లు ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవటం దారుణం అన్నారు . వ్యవసాయ కార్మిక సంఘం కూలీల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి ఓట్ల శంకర రావు నాయుకు లు మద్దాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## గౌట్ ఆర్థరైటిస్‌కు గుడ్‌బై



గౌట్ ఆర్థరైటిస్‌ను ఆయుర్వేదంలో వాత రక్తం అంటారు. శరీరంలో జరిగే జీవనక్రియల సమతౌల్య లోపం వల్ల ఉత్పత్తి అయ్యే యూరిక్ యాసిడ్ రక్తంలో అధిక మోతాదులో చేరిక వల్ల కణజాలం వాపు ఏర్పడుతుంది. ఆయుర్వేద వైద్య విధానంలో పంచకర్మలతో గౌట్ ఆర్థరైటిస్‌ను పూర్తిగా నివారించవచ్చంటున్నారు ఆయుర్వేద వైద్యనిపుణురాలు డాక్టర్ లక్ష్మీ.

గౌట్ ఆర్థరైటిస్ పురుషుల్లో ఎక్కువగా వస్తుంది. స్త్రీలలో మోనోపాజ్ దశ తర్వాత ఈ వ్యాధి కనిపిస్తుంది.

వ్యాధి లక్షణాలు : సాధారణంగా కాలిబొటనవేలు గౌట్‌కు గురవుతుంది. దీనివల్ల జాయింట్లు, కణజాలం దెబ్బతింటుంది. రాత్రి సమయంలో ఆకస్మికంగా తీవ్రనొప్పి, వాపు, మంట, వేడి, ఎరుపుదనంతో కాలిబొటనవేలు బాధిస్తుంది. మోకాళ్లు, చీలమండలం, పాదాలు కూడా బాధిస్తాయి. ముట్టుకుంటే భరించలేనంత నొప్పి, వేడిగా ఉండటం, వాచిపోవటం కనిపిస్తుంది. చేతివేళ్లు, మణికట్టు ఇలా ఒక్కో భాగానికి ఈ వ్యాధి వ్యాపిస్తుంది. అలసట, జ్వరం లక్షణాలుంటాయి. ఈ వ్యాధి ముదిరితే చిన్న స్ఫటికాలుగా కీళ్ల దగ్గర కనిపిస్తుంటాయి. మరీ ఎక్కువైతే కీళ్ల దగ్గర రాపిడి పెరిగి ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది.

కారణాలు: గౌట్ ఆర్థరైటిస్ అనువంశికంగా రావచ్చు. కుటుంబంలో ఒకరికి ఉన్నట్లయితే భావి తరాలకు వచ్చే అవకాశం ఉంది. కిడ్నీ వ్యాధులు, కొన్ని రకాల ఔషధాలు వాడటం వల్ల, మాంసాహారం అధికంగా తీసుకోవటం వల్ల, అధిక బరువు, మద్యం ఎక్కువగా తాగటం వల్ల, క్షయ నివారణ మందుల వల్ల కేన్సర్, లింఫోమా వ్యాధుల వల్ల యాసిడ్ లెవెల్స్ పెరుగుతాయి.

రక్తంలో యూరిక్ యాసిడ్ పెరగటానికి కారణాలు: అధిక బరువు, కీమోథెరపీ, కిడ్నీ వ్యాధులు, సొరియాసిస్ చర్మ వ్యాధి థైరాయిడ్ వ్యాధులు. ఆయుర్వేదానుసారం వాతరక్తం లేదా ఆద్యవాతం అంటే గౌట్ వ్యాధి. వాత దోషం, పిత్తదోషం, రక్తధాతువు ప్రకోపించటం వల్ల వస్తుంది. వాత దోషం రక్తధాతువును దూషించుతుంది. వాతరక్తం అధిక మోతాదులో లవణం, ఆమ్లం, కటు, తీక్ష, క్షార, స్నిగ్ధ, ఉష్ణ పదార్థాలు తీసుకోవటం వల్ల, నిల్వ పదార్థాలు తినడం వల్ల పుల్లని పెరుగు, మజ్జిగ వాడటం వల్ల, నిల్వ చేసిన చేపలు, మాంసం తినడం వల్ల, ఉలవలు, అనుములు తీసుకోవటం వల్ల, పగలు నిద్రపోవటం, మద్యం తాగటం, రాత్రివేళ మేల్కొని ఉండటం, కోపం వల్ల గౌట్ వ్యాధి వస్తుంది.

వాతరక్తం రకాలు : ఇది రెండు రకాలుగా చెబుతారు. ఉత్థాన వాతరక్తం అనే వ్యాధి చర్మం, మాంగీ ధాతువులో వ్యాపిస్తుంది. గంభీర వాత రక్తం ధాతువుల లోపల ఎక్కువ మోతాదులో వ్యాపిస్తుంది. బుడిపెలు మాదిరిగా ఉంటుంది. ఈ వ్యాధిని తేలికగా తీసుకోరాదు. ఔష?ధాల వల్ల లేదా బీపీ, మధుమేహం, కిడ్నీలో రాళ్లు ఏర్పడటం, కీళ్లవాపు, వంకర్లు పోవటం, మూత్రపిండాల పని మందగించడం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధి తీవ్రత చలికాలంలో ఎక్కువగా ఉంటుంది.

ఆయుర్వేదచికిత్స:ఆయుర్వేదానుసారంశమన, శోధన చికిత్సలు గౌట్ ఆర్థరైటిస్‌కు ఉపయోగపడతాయి. ఆహారంలో మార్పులు చేసుకోవాలి.

పంచకర్మ చికిత్సలు : స్నేహపానం, విరేచనం, అభ్యంగనం, స్వేదం, ఎలకిజి, పిజిభిల్, వస్తి, నవరకిజి చక్కని ఫలితాలను ఇచ్చి వ్యాధిని తగ్గిస్తాయి. తీవ్రమైన వ్యాధిలో రక్తమోక్షణం చక్కని ఫలితాలను ఇస్తుంది. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో ఆయుర్వేద చికిత్స తీసుకున్నట్లయితే వాతరక్తం అనే వ్యా?ధిని పూర్తిగా నివారించవచ్చు.

## గోళ్లు చేసే హెచ్చరికలు



గోళ్లను నొక్కిచూసి రక్తహీనత ఉందేమో పరిశీలించడం సాధారణంగా అందరూ చేసేదే. అయితే గోళ్ల రంగు, రూపులలో మార్పులను గమనించడం ద్వారా కూడా మరికొన్ని అనారోగ్య సంకేతాలనూ గుర్తించవచ్చు. ఎటువంటి మచ్చలూ లేకుండా, నునుపుగా, గులాబీరంగులో క్రమపద్ధతిలో పెరిగే గోళ్లు చక్కటి శారీరక ఆరోగ్యానికి సూచికలు. అలా కాకుండా గోర్ల రంగు, ఉపరితలం, ఆకారాల్లో మార్పులు వస్తే అవి అనారోగ్యాన్ని సూచిస్తున్నట్లు లెక్క. సాధారణంగా ఏ ఏ లక్షణాల ద్వారా గోళ్లు ఏ ఏ అనారోగ్యాలను సూచిస్తాయో తెలుసుకుందాం.

పాలిపోయినట్లు నిర్జీవంగా కనిపిస్తుంటే :పాలిపోయిన గోళ్లు సాధారణంగా రక్తహీనతను సూచిస్తాయి. కానీ ఒక్కోసారి ఇవి కాలేయ సంబంధిత వ్యాధులనూ, గుండెజబ్బులనూ, పోషకాహార లేమిని కూడా సూచిస్తుంటాయి.

కొసల్లో నల్లని అంచులా ఏర్పడితే : ఇలా ఉండే గోళ్లు కాలేయ సంబంధిత వ్యాధులైన కామెర్లను, హెపటైటిస్ వంటి వాటిని సూచిస్తాయి.

పసుపు రంగులో కనిపిస్తే :సాధారణంగా ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వల్ల గోళ్లు పసుపు రంగులోకి మారుతాయి. కానీ కొన్ని సందర్భాల్లో ఇవి, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, మధుమేహం, సోరియాసిస్ వంటి తీవ్రమైన వ్యాధులను సూచిస్తాయి.

నీలిరంగులోకి మారితే :శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందకపోవటాన్ని నీలం రంగులోకి మారిన గోర్లు సూచిస్తాయి. ఒక్కోసారి ఇవి ఊపిరితిత్తుల పనితీరు బాగోకపోవడాన్నో లేదా గుండె జబ్బులనో సూచించవచ్చు.

చిన్న చిన్న గుంటలు పడితే :సొరియాసిస్, ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ త్వరలో రావచ్చనే సంకేతాలను ఇవి ఇస్తుంటాయి. ఒక్కోసారి గోర్ల అడుగున ఉన్న కండ బాగా ముదురు ఎరుపురంగులో కూడా కనిపిస్తుంది.

గోర్లు పొడారిపోయి, చిట్లిపోతూ, పగిలిపోతూ ఉంటే :ఇలా ఉండే గోళు థైరాయిడ్ వ్యాధిని సూచిస్తాయి. ఈ లక్షణాలతోపాటు, పసుపు రంగులో కనిపిస్తుంటే అది ఫంగ ల్ ఇన్‌ఫెక్షన్.

గోరు చుట్టూ ఉన్న ప్రాంతం ఎర్రగా ఉబ్బి ఉంటే :ఇది గోరు చుట్టూ ఉన్న కణజాలానికి సంబం?ధించిన ఇన్ఫెక్షన్‌ను సూచిస్తుంది.

ముదురు రంగులో గీతలు ఉంటే :ఈ విధమైన లక్షణం ఒక్కోసారి మెలనోమా అనే స్కిన్ క్యాన్సర్‌ను సూచిస్తుంది. ఇటువంటి లక్షణం కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి, పరీక్షలు చేయించుకోవడం మంచిది.

గోళ్లు కొరకడం : గోళ్లు కొరకడం ఒత్తిడికి సంబందించిన సంకేతాన్ని, ఒక్కోసారి కంపల్సివ్ అబ్‌సెసివ్ డిసార్డర్ అనే మానసిక వ్యాధిని సూచిస్తుంది. ఎంత ప్రయత్నించినా తరచూ గోళ్లు కొరకడం మానలేకపోతుంటే వైద్యులను సంప్రదించడం మంచిది.

అయితే ఒక్కోసారి అనేక కారణాల వల్ల గోళ్లల్లో మార్పులు కనిపిస్తూ ఉంటాయి. అంత మాత్రానే ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కానీ తీవ్రత ఎక్కువగా ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించడం మంచిది.

# గురకకు శాశ్వతంగా గుడ్‌బై

కొన్ని జబ్బులు రోగిని కాక ఇతరులను తీవ్రంగా వేధిస్తాయి. అలాంటి వాటిలో ముఖ్యమైనది గురక సమస్య. గురక పెట్టేవారి పక్కన పడుకున్న వారు అనుభవించే వేదన అలాంటిదిలాంటిది కాదు. ఆయుర్వేద వనమూలికలతో తాము రూపొందించిన 'డీ స్నోర్' సిరప్ గురక నివారిణిగా అద్భుతంగా పనిచేస్తూ సత్ఫలితాలు ఇస్తోందని అంటున్నారు వర్మ ఇండస్ట్రీస్ సిఎండి భూపాలవర్మ.

ఆయుర్వేద వైద్య విధానంతో వర్మ ఇండస్ట్రీస్ రూపొందిస్తున్న ఔషధాలకు ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది. దశాబ్దం క్రితం కీళ్ల నొప్పుల నివారణ కోసం మా సంస్థ తయారుచేసిన పుత్తూరు తైలం, పుత్తూరు బామ్ ఆయింట్‌మెంట్ రూపంలో కూడా ప్రజల ఆదరణను చూరగొంది. తాజాగా గురక నివారణ కోసం మేము రూపొందించిన 'డీ స్నోర్' సిరప్, అలాగే దంత సమస్యలకు ఉత్తమ పరిష్కారంగా మేము తయారు చేసిన 'క్లీన్ టీ' డ్రాప్స్ అనతికాలంలోనే దక్షిణ భారతదేశ మంతటా విస్తరించి ప్రజల ఆదరాభిమానాలను సంపాదించుకోవడం విశేషం. అసలు 'డీ స్నోర్' అంటే ఏమిటి? దీన్ని వాడడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.

గురక తెచ్చే తంటాలు

గురక తెచ్చే తంటాలు అన్నీ ఇన్నీ కావు. అయితే గురక పెట్టేవారికి ఇది వర్తించదు. గురక పెట్టేవారికి తమ చుట్టూ ఉన్న ప్రపంచం ఏమైపోతోందో అసలు తెలియదు. కాని...ఆ గురక కారణంగా నిద్రాభంగమై, నిద్ర పట్టక, ఆ గురక శబ్దాన్ని భరించలేక ఎంతో మంది మిత్రులు శత్రువులుగా మారతారు. దంపతుల మధ్య ఎడబాటు కూడా జరిగిన ఉదంతాలు కోకొల్లలు.

గురక ఎందుకు వస్తుంది?

గురకకు ప్రధానంగా ఆరోగ్యపరమైన సమస్యలే కారణమని చెప్పవచ్చు. స్థూలకాయం, సైనసైటిస్, మలబద్ధకం, ఆస్తమా, వాతావరణ మార్పులు, మానసిక ఒత్తిళ్లు వంటివి ఉన్నపుడు గురక పెట్టడం జరుగుతుంది. అలాగే మద్యపానం, ధూమపానం చేసేవారిలో కూడా గురక పెట్టే అలవాటు ఉంటుంది. గురక కారణంగా గుండెకు సంబంధించిన సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది.

ఎన్నో ప్రయోజనాలు

సామాజికంగానే కాక ఆరోగ్యపరంగా కూడా సమస్యలకు దారితీసే గురకను నివారించే ఔషధాన్ని తయారుచేయడానికి మా ఆయుర్వేద వైద్యుల బృందం దాదాపు 15 నెలలపాటు అవిశ్రాంతంగా పరిశోధనలు జరిపి గురకను శాశ్వతంగా నివారించగల దివ్యౌషధాన్ని కనిపెట్టింది. వాస్తవానికి, ప్రపంచంలో గురక సమస్యను పోగొట్టే మందులేవీ ఇప్పటి వరకు సత్ఫలితాలు ఇచ్చిన దాఖలాలు లేవు. అలాంటిది మేము రూపొందించిన ఈ మందు గురక నివారణిగా పనిచేయడమే కాక ఎటువంటి దుష్ప్రభావాలు ఇవ్వకపోవడం విశేషం. ప్రతి రోజు రాత్రి నిద్రించడానికి 10 నిమిషాల ముందు(10 మినిట్స్ బిఫోర్ బెడ్) 10 ఎంఎల్ లేదా రెండు టీ స్పూన్ల 'డీ స్నోర్' సిరప్ తాగాలి. ఇది శరీరంలో ఉన్న చెడు కొలెస్టరాల్‌ను విరేచనాల ద్వారా బయటకు పంపిస్తుంది. మరో రకంగా చెప్పాలంటే చెడు కొలెస్టరాల్ నిర్మూలనకు కూడా ఈ మందు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం 'డీ స్నోర్' పేరిట రాష్ట్రవ్యాప్తంగా అన్ని మెడికల్ షాపులలో లభిస్తున్న మా గురక నివారణి 100 ఎంఎల్ బాటిల్‌లో లభిస్తోంది. మా సంస్థ ఉత్పత్తి చేస్తున్న అన్ని మందులకు ఆయుష్ డిపార్ట్‌మెంట్ నుంచి అనుమతి లభించడమేగాక గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్(జిఎంపి) సర్టిఫికెట్ కూడా లభించింది.

దంత సమస్యలకు 'క్లీన్ టీ'

దంతక్షయము, నోటి దుర్వాసన, పళ్ల మధ్య గారలు, చిగుళ్ల నుంచి రక్తం రావడం వంటివి సాధారణంగా వచ్చే దంత సమస్యలు. రాత్రిపూట నిద్రించే సమయంలో మన నోటిలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పళ్లు సరిగ్గా తోముకోకపోతే మనం తిన్న పదార్థాల రేణువులు నోట్లోనే ఉండిపోయి చెడు వాసన వస్తుంది. లవంగాలు, తులసి, పుదీన, మిరియాల నుంచి తయారుచేసిన నూనెతో రూపొందించిన 'క్లీన్ టీ డ్రాప్' దంత సమస్యలకు చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. ఇది వాడడం వల్ల దంతాలపై ఉన్న



మరకలు పోయి ప్రకాశవంతంగా కనపడతాయి. పంటి నొప్పి, నోటి దుర్వాసన, చిగుళ్ల నుంచి రక్తం కారడాన్ని నివారిస్తుంది. పొగాకు, పాన్‌పరాగ్, గుట్కా, కిళ్లీ మొదలైనవి వాడే వారికి ఈ డ్రాప్స్ ఎంతో ఉపయోగపడతాయి. పంటిపై ఉన్న ఎనామిల్ కోటింగ్ పోకుండా ఈ డ్రాప్స్ ఉపయోగపడతాయి.

నకిలీలతో జాగ్రత్త

ఆరోగ్యానికి ఆయుర్వేదం అన్న పెద్దల మాటన ఆచరణలో పెట్టడానికి ఇంకా కొత్త కొత్త ఔషధాల తయారీకి మా సంస్థ కృషి చేస్తోంది. 'డీ స్నోర్' సిరప్‌తోపాటు మా ఇతర ఉత్పత్తులు ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని మెడికల్ షాపులలో లభిస్తున్నాయి. అయితే హైదరాబాద్, తెలంగాణ జిల్లాలలో మా ఉత్పత్తులకు నకిలీలు అమ్ముతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ప్రజలు మా కంపెనీకి చెందిన ట్రేడ్‌మార్క్‌ను పరిశీలించిన తర్వాతే మందులను కొనుగోలు చేయాలని కోరుతున్నాము. అలాగే నకిలీ మందులను ప్రోత్సహించి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోవద్దని మెడికల్ షాపుల యాజమాన్యాలకు, డీలర్లకు విజ్ఞప్తి చేస్తున్నాము.

# జీర్ణశయ సమస్యలకు ఇక చెల్లు చీటీ

తలనొప్పి నుంచి కేన్సర్ వరకు అనేక అనారోగ్యాలకు, వ్యాధులకు జీర్ణాశయ సమస్యలే కారణమవుతాయి. జీర్ణవ్యవస్థ బాగుంటే అన్ని అవయవాలూ సక్రమంగా ఉంటాయి. కానీ ఈ రోజుల్లో చాలా మంది ఆ జీర్ణాశయ సమస్యలతోనే బాధపడుతున్నారు. ఐబీఎస్, మలబద్ధకం వంటి సమస్యలతో నరకయాతనపడుతున్నారు. అయితే, ఈ సమస్యలను హోమియో చికిత్స చక్కని పరిష్కారం చూపుతుందని అంటున్నారు ప్రముఖ హోమియో వైద్యనిపుణులు డాక్టర్ పవన్‌రెడ్డి.

ఐబీఎస్

కడుపులో కల్లోలాన్ని సృష్టించే సమస్య ఐబీఎస్. ఇది దైనందిన జీవితంపై తీవ్రప్రభావాన్ని చూపిస్తుంది. నిజానికి ఐబీఎస్(ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్) వ్యాధి కాదు. కొన్ని లక్షణాల సమూహం. రోగి మలవిసర్జన తీరును బట్టి ఐబీఎస్‌ను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. మలబద్ధకంతో కూడిన ఐబీఎస్: వీరిలో మలవిసర్జన సాఫీగా ఉండదు. కొన్నిసార్లు నీళ్ల మాదిరిగా జరుగుతుంది. డయేరియాతో కూడిన ఐబీఎస్‌లో, మిక్స్‌డ్ ఐబీఎస్‌లో, అన్ సబ్‌టైప్‌డ్ ఐబీఎస్‌లో కూడా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి.

లక్షణాలు : మలబద్ధకం సమస్య ఉన్నట్లయితే మలవిసర్జన చాలా కష్టమవుతుంది. వారంలో మూడు లేదా అంతకన్నా తక్కువ సార్లు మలవిసర్జన జరుగుతుంది. మల విసర్జన కోసం ఎక్కువ ఒత్తిడి పెట్టాల్సి వస్తుంది. డయేరియా ఉన్నట్లయితే రోజుకు మూడు నాలుగు సార్లు నీళ్ల విరేచనాలు అవుతాయి. త్వరగా మలవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంటుంది. ఎన్ని సార్లు వెళ్లినా ఇంకా అసంపూర్తిగా ఉన్నట్లుగా అనిపిస్తుంది. కడుపు ఉబ్బరంగా ఉంటుంది.

కారణాలు: మెదడు నుంచి పొట్టకు అందే సంకేతాలలో తేడా రావడం వల్ల ఐబీఎస్ లక్షణాలు మొదలవుతాయి. అంటే కడుపులో నొప్పి, అసౌకర్యంగా ఉండటం జరుగుతుంది. మానసిక, శారీరక కారణాలు, డిప్రెషన్, ఒత్తిడి వంటివి కూడా ఐబీఎస్‌కు కారణమవుతాయి. పెద్దపేగులో బ్యాక్టీరియా మూలంగా ఇన్‌ఫెక్షన్ తయారయ్యి ఐబీఎస్‌కు దారితీస్తుంది. కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉండే పదార్థాలు, మసాలాలు, కాఫీ, ఆల్కహాల్ వంటి పానీయాల వల్ల కూడా ఐబీఎస్‌కు దారితీసే అవకాశం ఉంది.

నిర్ధారణ: మల పరీక్ష, పెద్దపేగుకు సంబంధించిన ఎక్స్‌రే పరీక్ష, సిగ్మాయిడోస్కోపి, కొలనోస్కోపి వంటి పరీక్షలు వ్యాధి నిర్ధారణలో ఉపయోగపడతాయి.

అమీబియాసిస్

కలుషిత ఆహారం తినడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఎంటమిబా హిస్టోలిటికా అనే పరాన్నజీవి ఆహారం ద్వారా లేదా నీటి ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ పరాన్నజీవి పెద్దపేగులో నివాసం ఏర్పరచుకుంటుంది. ఈ పరాన్నజీవి శరీరంలో ఉన్నా ఎటువంటి లక్షణాలు కనిపించవు. కానీ కొన్నిసార్లు డయేరియా, కడుపు నొప్పి, వాంతులు కావడం, ఆకలి తగ్గిపోవడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అరుదుగా కాలేయం, ఊపిరితిత్తులు, మెదడు వంటి అవయవాల్లోకి విస్తరిస్తుంది.

లక్షణాలు : రోజుకి 3 నుంచి 8 సార్లు నీళ్ల విరేచనాలవుతాయి. నీరసం, జ్వరం వంటి లక్షణాలుంటాయి. వ్యాధి తీవ్రమైనప్పుడు 10 నుంచి 20 సార్లు విరేచనాలవుతాయి.

నిర్ధారణ : రక్తపరీక్ష, మల పరీక్ష, సిగ్మాయిడోస్కోపి, మైక్రోస్కోపిక్ పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు.

మలబద్ధకం

మల విసర్జన సాఫీగా జరగకపోవడం, పూర్తిగా జరగకపోవడం, మళ్లీ మళ్లీ వెళ్లాలనిపించడం వంటి లక్షణాలున్నట్లయితే మలబద్ధకం సమస్యగా పరిగణించాలి. సాధారణంగా రోజుకు ఒకసారి మలవిసర్జన జరగాలి. కానీ 50 శాతం మందిలో కూడా జరగడం లేదు. చాలామంది మలబద్ధకాన్ని సాధారణ సమస్యగా భావిస్తారు. కానీ ఇది అనేక సమస్యలకు కారణమవుతుంది.

కారణాలుజి

డిప్రెషన్‌కు వాడే కొన్ని రకాల మందులు, స్టెరాయిడ్స్, నొప్పి నివారణ మాత్రలు మలబద్ధకానికి కారణమవుతాయి. ఆహారంలో ఫైబర్ లేకపోవడం వల్ల కూడా కారణమే. హైపోథైరాయిడిజమ్ సమస్య ఉన్న వారిలోనూ, స్త్రీలలో పీరియడ్స్ సమయంలో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ లెవెల్స్ ఎక్కువగా ఉండటం వల్ల కూడా మలబద్ధకం ఏర్పడుతుంది. కొన్ని రకాల మెదడు, వెన్ను వ్యాధులు, కోలన్ కేన్సర్ కూడా మలబద్ధకానికి కారణమవుతాయి.

లక్ష ణాలు : ఎంత ఒత్తిడి చేసినా మలవిసర్జన జరగదు. తలనొప్పి ఉంటుంది. ఆకలి తగ్గిపోతుంది. కడుపు ఉబ్బరంగా ఉంటుంది. అసౌకర్యంగా ఉంటుంది.

నిర్ధారణ : రెక్టల్ ఎగ్జామినేషన్, ఎక్స్‌రే, కొలనోస్కోపి, సిగ్మాయిడోస్కోపి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

చికిత్స

లక్షణాలను మాత్రమే తగ్గించడం కాకుండా వ్యాధి మూల కారణాన్ని తొలగించే విధంగా హోమియో చికిత్స ఉంటుంది. హోమియో చికిత్స రోగి పరిస్థితిని బట్టి మారుతూ ఉంటుంది. రోగికి ఉన్న వైద్య చరిత్ర, సైకలాజికల్ స్థితిని పరీక్షించి చికిత్స చేయాల్సి ఉంటుంది. హోమియో



వైద్యంలో రోగి శారీరక, మానసిక లక్షణాలను సైతం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ చికిత్స వల్ల దీర్ఘకాలికంగా ఉన్న జీర్ణాశయ సమస్యలన్నీ దూరమవుతాయి. ఐబీఎస్ సమస్య సమూలంగా తొలగిపోతుంది. అమీబియాసిస్ సమస్య, మలబద్ధకం దూరమవుతుంది. చికిత్స తీసుకోవడంతో పాటు ఆహారపు అలవాట్లు మార్చుకున్నట్లయితే ఫలితం బాగుంటుంది. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం చేయాలి. పాల ఉత్పత్తులు పడనట్లయితే వాటికి దూరంగా ఉండాలి. పంచదారకు బదులుగా కొన్ని పానీయాల్లో కృత్రిమ పదార్థాలను కలుపుతున్నారు. వీటివల్ల కూడా గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలి. టాయిలెట్‌కు వెళ్లినప్పుడు తప్పకుండా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. మెర్క్‌సాల్, మెర్క్‌కార్బ్, నక్స్‌వామికా, అల్యూమినా, కార్బోవేజ్ వంటి హోమియో మందులు గ్యాస్ట్రిక్ సమస్యల నివారణలో చక్కగా ఉపయోగపడతాయి. అయితే హోమియో వైద్యుల పర్యవేక్షణలో పూర్తికాలం చికిత్స తీసుకున్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని గుర్తుంచుకోవాలి.

## పట్టణాల్లో రక్తపోటు మగాళ్లు



పట్టణాల్లో నివసించే పురుషులు మహిళల కంటే ఎక్కువగా అధిక రక్తపోటుతో బాధపడుతున్నారట. పోషకాహార లోపమే ఈ దుస్థితికి కారణమట. హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్) 'డైట్ అండ్ న్యూట్రిషనల్ స్టేటస్ ఆఫ్ అర్బన్ పాపులేషన్ ఇన్ ఇండియా అండ్ ప్రివెలెన్స్ ఆఫ్ ఒబెసిటీ, హైపర్‌టెన్షన్, డయబెటిస్ అండ్ ఇట్స్ అసోసియేటెడ్ నాన్ కమ్యూనికెబుల్ డిసీజెస్' నివేదికలో వెల్లడైందీ నిజం. పట్టణాలు, నగరాల్లో నివసించే 31శాతం మంది మగాళ్లు రక్తపోటు బారిన పడ్డారట. మహిళలు 26శాతం మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారట. దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో అత్యధికంగా(31 శాతం నుంచి 39 శాతం) పట్టణ పురుషులు రక్తపోటుకు గురయ్యారట. అత్యల్పంగా బిహార్(16 శాతం నుంచి 22శాతం) ఉందని నివేదిక తేల్చింది. ఇక, దేశంలో 30 శాతం మంది మద్యపాన ప్రియులు ఉండగా, 16 శాతం మంది దూమపానానికి బానిసలుగా మారారని వెల్లడించింది. మరోవైపు 22శాతం మంది పురుషులు, 19 శాతం స్త్రీలు మధుమేహంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపింది. నేషనల్ న్యూట్రిషన్ మానిటరింగ్ బ్యూరో 2015-16 మధ్య 16 రాష్ట్రాల్లో 1.72లక్షల మందిని అధ్యయనం చేసి రూపొందించిన సర్వేతో ఎన్ఐఎన్ నివేదిక తయారుచేసింది.

## చెమటలు మరీ ఎక్కువైతే...!



శరీరంలో కనిపించే చాలా రకాల లక్షణాలను అప్పటి ఆరంతాంవుకుం ఆపాదించడం కొంతమందికి అలవాటు. ఎవరికైనా, చాలా ఎక్కువగా చెమటలు వస్తున్నాయనుకోండి.. వేసవి కాలం కదాశ్రీ ఇలా రావడం మామూలే అనుకుని వదిలేస్తారు. ఏదో ఒక మోస్తరుగా వస్తే అది వాతావరణ ప్రభావమే కావచ్చు కానీ, ఉన్నట్లుండి విపరీతంగా చెమటలు పోస్తూ ఉంటే శరీరం లోని మరేదో సమస్య అందుకు కారణం కావచ్చు. ఉదాహరణకు థైరాయిడ్ అతిగా పనిచేస్తున్నప్పుడు శరీర ఉష్ణోగ్రత బాగా పెరిగిపోతుంది. ఇది కూడా అతిగా చెమటలు రావడానికి కారణం అవుతుంది. ఇదే కాకుండా, నరాల వ్యవస్థ దెబ్బ తినడం కూడా ఇందుకు కారణం కావచ్చు. ఉదాహరణకు దీర్ఘకాలికంగా ఉన్న మధుమేహం వల్ల వచ్చే డయాబెటిక్ న్యూరోపతి వల్లగానీ, వెన్నెముక దె బ్బతినడం వల్ల గానీ, నరాల మీద దుష్ప్రభావం పడి విపరీతంగా చెమటలు పోస్తాయి. శరీరంలో ఇన్‌ఫెక్షన్లు బాగా పెరిగినప్పుడు కూడా చెమటలు వస్తాయి. కాకపోతే, చెమటలతో పాటు వీళ్లకు జ్వరం కూడా ఉంటుంది. కొందరిలో మధుమేహానికి వాడుతున్న మాత్రలు లేదా ఇన్సులిన్ మోతాదు పెరిగినప్పుడు కూడా షుగర్ నిలువ లు తగ్గి చెమటలు బాగా పట్టే వీలుంది. అందువల్ల అంతా వేసవి వల్లేనని ఉండిపోకుండా, అతిగా చెమటలు వస్తున్నప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం చాలా అవసరం.

## తినడానికెందుకురా తొందర..!



కొంతమంది గబగబా తినేస్తావుంటారు. అలాంటి వారికి రక్తపోటు, స్థూలకాయం, మధుమేహంతోబాటు గుండెజబ్బుల ముప్పు పొంచివుందని హిరోషిమా యూనివర్సిటీ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ప్రతి ముద్దనూ ఆస్వాదిస్తూ.. ప్రశాంతంగా తినేవారికి అన్నిరకాలుగా ఆరోగ్యం బాగుంటుందని చెబుతున్నారు. వెయ్యిమందికిపైగా మధ్య వయస్కులపై ఐదేళ్లపాటు పరిశోధన జరిగింది. వారిలో నెమ్మదిగా ఆహారం తినేవారికంటే.. వేగంగా తినేవారికి ఒబెసిటి, హై బీపీ, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ ముప్పు ఐదున్నర రెట్లు ఎక్కువని తేలింది. వేగంగా తినేవారిలో రోగాలబారినపడే ప్రమాదం 11.6 శాతమైతే, నార్మల్ స్పీడ్‌తో తినేవారికి 6.5 శాత మే ఉంటుందని హిరోషిమా వర్సిటీ పరిశోధకుడు తకయుకి యమజి వెల్లడించారు. స్పీడ్‌గా తింటే శరీరంలో గ్లూకోజ్ ఒడిదుడుకులు ఏర్పడి.. ఇన్సులిన్‌పై ప్రభావం పడుతుందని చెప్పారు. కంగారుగా తింటూపోతే.. వాళ్లు ఏం తింటున్నారో శరీరం గుర్తించడానికి సమయం ఉండదనీ, దీంతో ఇంకా ఎక్కువ తినేస్తారని తెలిపారు. బరువు తగ్గాలనుకుంటే మెల్లగా నమిలి తినాలంటున్నారు.

## రక్తపోటుకు ఇలా చెక్ చెప్పండి

అధిక రక్తపోటుతో బాధపడేవారు ఉప్పు తక్కువగా తినడం, కఠినమైన ఆహార నియమాలను పాటిస్తుంటారు. ఇలాంటి నియమాల జోలికి పోకుండా మాగ్నిషియం సప్లిమెంటును 350 మిల్లీగ్రాముల చొప్పున నెలరోజుల పాటు తీసుకుంటే రక్తపోటును తగ్గించుకోవడమే కాకుండా రక్తప్రసరణను కూడా మెరుగు పరుచుకోవచ్చు అంటున్నారు ఇండియానా యూనివర్శిటీ పరిశోధకులు. సుమారు మూడు వేల మంది మీద 34 అధ్యయనాలను నిర్వహించారు. పురుషులు 350 మిల్లీగ్రాములు, స్త్రీలు 270 మిల్లీగ్రాములు తీసుకుంటే సరిపోతుందని వారు చెబుతున్నారు.





# ఎట్టకేలకు అక్కినేని హీరోతో ఆ డైరెక్టర్ సినిమా మొదలవుతుందట!!





ఇండస్ట్రీలో ఫస్ట్ సినిమా నుండి ఇంతవరకు ఒక హిట్ కూడా అందుకోలేకపోయాడు అఖిల్ అక్కినేని. ప్రస్తుతం 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు ప్రస్తుతం ప్లాపుల్లో ఉన్న బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పై అక్కినేని ఫ్యామిలీ అక్కినేని అభిమానులు విపరీతంగా ఆశలు పెంచుకున్నారు. వరస ప్లాప్ లలో చిక్కుకున్న అఖిల్ ను బొమ్మరిల్లు భాస్కర్ సినిమా ఎంతవరకు గట్టెక్కిస్తుంది? అనేది ఇండస్ట్రీ వర్గాలలో పెద్దసవాల్ గా మారింది. అఖిల్ ఈ సినిమాలో మధ్య తరగతి యువకుడిగా కనిపించనున్నాడట. జీఏ2 పిక్చర్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో 'బన్నీ' వాసు వాసు వర్మ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజాహెగ్డే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు గోపిసుందర్ సంగీతం అందిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. అఖిల్ తన తదుపరి సినిమా డైరెక్టర్ సురేందర్ రెడ్డితో చేయనున్న సంగతి తెలిసిందే. తెలుగు సినీపరిశ్రమలో డైరెక్టర్ సురేందర్ రెడ్డి తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకున్నాడు. సినిమా క్వాలిటీ విషయంలో అసలు కంప్రమైస్ కాకపోవడం సురేందర్ రెడ్డి ప్రత్యేకత. సురేందర్ చివరగా డైరెక్ట్ చేసిన సినిమా 'సైరా నరసింహరెడ్డి'. మెగాస్టార్ చిరంజీవి 151వ సినిమాగా రూపొందించిన ఈ పాన్ ఇండియా సినిమా.. బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకున్నా కమర్షియల్ గా హిట్టు కాలేకపోయింది. ఇక సైరా సినిమాకు సురేందర్ ప్రశంసలు విమర్శలు రెండు అందుకున్నాడు. అయితే ఏప్రిల్ రెండో వారంలో మోస్ట్ ఎలిజిబుల్ మూవీ విడుదల కాబోతుండగా.. ఈ నెలాఖరున అఖిల్ బ్యాచిలర్ సినిమాను ఫినిష్ చేసి సురేందర్ రెడ్డి సినిమా పై ఫోకస్ చేయనున్నాడట. ఇక ఫిబ్రవరి నెలలో సురేందర్ రెడ్డి - అఖిల్ సినిమా షూటింగ్ ప్రారంభం చేసి.. మార్చి రెండోవారం నుంచి షూటింగ్ రెగ్యులర్ గా కంటిన్యూ చేసే ప్లాన్ లో ఉన్నారట సురేందర్ రెడ్డి టీమ్. ఫుల్ కామెడీ యాక్షన్ స్టోరీగా ఈ సినిమాను రెడీ చేయడానికి డైరెక్టర్ స్క్రిప్ట్ తయారు చేసాడట. ఆఫీసియల్ అనౌన్స్ మెంట్ వచ్చేవరకు వెయిట్ చేయకతప్పదు.

## అలాంటి ప్రచారాలు వద్దు: గుణశేఖర్

రుద్రమదేవి వంటి చారిత్రాత్మక చిత్రం తీసి మెప్పించిన దర్శకుడు గుణశేఖర్ ప్రస్తుతం పౌరాణిక సినిమా శాకుంతలంపై దృష్టి సారిం చారు. శకుంతల క్యారెక్టర్ చేయడానికి సమంత ఓకే అనేసింది. ఇటీవల టైటిల్ మోషన్ పోస్టర్ కూడా విడుదలైపోయింది. అయితే దుష్యంతుడు ఎవరనే విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు. దుష్యంతుడి పాత్రలో నటించేందుకు రానా అంగీకరించలేదని, దీంతో మలయాళ, తమిళ హీరోల వైపు గుణశేఖర్ చూస్తున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై తాజాగా చిత్ర యూనిట్ స్పందించింది. శాకుంతలం సినిమా లో ఇతర పాత్రల ఎంపిక ఇంకా పూర్తి కాలేదని, ఇలాంటి సమయంలో ఎవరెవరి పేర్లనో ప్రచారంలోకి తీసుకురావొద్దని విజ్ఞప్తి చేసింది.



# మహేష్ ఫ్యామిలీ షార్ట్ వెకేషన్ ఎక్కడ?







గ్యాప్ దొరికితే చాలు. ఫ్యామిలీతో విదేశాలకు వెళ్లొస్తుంటాడు మహేష్. ఓవైపు షూటింగుల బిజీ ఉన్నా.. ఆ మధ్యలో వీలు చిక్కితే .. లేదా రెండ్రోజులు ఊహించని సెలవులు దొరికేస్తే వెంటనే వాటిని సద్వినియోగం చేసేస్తాడు. నమ్రత - సితార - గౌతమ్ బృందాలు వెకేషన్లకు అంతే పక్కా ప్రీప్లాన్‌తో రెడీగా ఉం టారు. ఇదిగో సూపర్ స్టార్ లేటెస్ట్ షార్ట్ ట్రిప్‌ని చూస్తే అదే అర్థమవుతోంది. ఈ సారి వెకేషన్ ఏ సాగర తీరానికి అన్నది మాత్రం ఇంకా వెల్లడి కాలేదు. అయితే ఇంతకు ముందే ముంబై నుంచి మహేష్ హైదరాబాద్ లో దిగారు అంటూ కొన్ని ఫోటోలు బాలీవుడ్ మీడియా లో ప్రత్యక్షమయ్యాయి. ఎప్పుడు వెళ్లారో కానీ వెకేషన్‌కి తిరిగి హైదరాబాద్ శంషాబాద్ విమా నాశ్రయంలో ప్రత్యక్షమైన ఫోటోలు వైరల్ అయ్యాయి. అయితే ఇప్పుడు ఫ్యామిలీతో మరో షార్ట్ ట్రిప్‌కి వెళ్లారా? అన్నది చూడాలి. ప్రస్తుతానికి మహేష్ అండ్ నమ్రత అండ్ ఫ్యామిలీ ఫోటోలు అంతర్జాలంలో వైరల్‌గా మారా యి. ఇకమీదట పరశురామ్ తో సర్కార్ వారి పాట చిత్రీకరణలో బిజీ కావాల్సి ఉంటుంది కాబట్టి మహేష్ ఇలా షార్ట్ ట్రిప్ ప్లాన్ చేశారని అభిమానులు భావిస్తున్నారు.

# క్షణం తీరిక లేని షెడ్యూళ్లతో పవర్ స్టార్



సుదీర్ఘమైన లాక్ డౌన్ అనంతరం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ నెల ప్రారంభంలో హైదరాబాద్ లో క్రిష్ దర్శకత్వం వహిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా షూటింగ్ ను తిరిగి ప్రారంభించారు. ఈ షెడ్యూల్ గురువారం (జనవరి 21) నాటికి ముగుస్తుంది. క్రిష్ తాజా షెడ్యూల్లో రెండు పాటలను చిత్రీకరించారు. తాజా సమాచారం ప్రకారం.. అయ్యప్పనమ్ కోషియం తెలుగు రీమేక్ ప్రీ-ప్రొడక్షన్ ప్రారంభించ డానికి ముందే పవన్ కొద్ది రోజులు విశ్రాంతి తీసుకుంటారు. ఈ రీమేక్ కోసం కొన్ని సన్నివేశాలను పూర్తి చేసిన తరువాత.. పవన్ మళ్లీ ఫిబ్రవరి 2 లేదా 3 వ వారం నుండి క్రిష్ చిత్రాన్ని తిరిగి ప్రారంభిస్తాడు. ఈ షెడ్యూళ్లను బట్టి చూస్తే.. పవర్ స్టార్ తిరిగి స్పీడ్ పెంచారని అర్థమవుతోంది. 2021 మొదటి త్రైమాసికంలో పవన్ ఎవరికీ చిక్కనంత బిజీగా ఉంటారన్నమాట. అప్పటివరకూ పొలిటికల్ షెడ్యూల్స్ ఏవి ఉన్నా వాయిదా పడినట్టే. గత మహమ్మారీ గుణపాఠాల దృష్ట్యా 2021-22 సీజన్ లో వీలున్నన్ని ఎక్కువ సినిమాల్లో నటించాలన్న ఆలోచన పవన్ కి ఉందిట. ఇప్పటికే సెట్స్ పై ఉన్నవాటిని చకచకా పూర్తి చేయనున్నారు. ఈ సీజన్ లో ఐదు సినిమాలు లైనప్ లో ఉండగా.. మరిన్ని కథల్ని ఓకే చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 'వేదాలం'కు టాటా చెప్పే ఆలోచనలో మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం టాలీవుడ్ టాప్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'ఆచార్య' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ నటిస్తున్న 152వ సినిమాగా రూపొందుతున్న ఈ సినిమా పై సినీ వర్గాలలో.. మెగా అభిమానులలో అంచనాలు భారీస్థాయిలో ఏర్పడ్డాయి. ఫస్ట్ నుండి కొరటాల వరుస బ్లాక్ బస్టర్ సినిమాలతో మెగాస్టార్ చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేసాడు. తన ప్రతి సినిమాలో ఏదొక సందేశంతో మాస్-క్లాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తూనే ఉన్నాడు కొరటాల. ఇక 'సైరా నరసింహారెడ్డి' సినిమాతో ప్రేక్షకులను పలకరించిన మెగాస్టార్ 'ఆచార్య'తో త్వరలో థియేటర్లలో సందడి చేయనున్నాడు. అయితే ఆచార్య షూటింగు దశలో ఉండగానే మెగాస్టార్ లూసిఫర్ వేదాలం సినిమాలను చేస్తాడని వార్తలొచ్చాయి. అయితే తాజాగా మెగాస్టార్ లూసిఫర్ సినిమాకు పూజా కార్యక్రమం జరిపించాడు. అలాగే ఈ సినిమాను ఫిబ్రవరి నుండి సెట్స్ మీదకు తీసుకెళ్తారని అప్పుడే రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని అంటున్నారు.

ఇక లాక్డౌన్ సమయంలో చిరంజీవి తమిళ మూవీ వేదాలం సినిమాను రీమేక్ చేస్తున్నట్లు చాలా వార్తలు వచ్చాయి. నిజానికి లాక్డౌన్ సమయంలో వేదాలం రీమేక్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. అంతేందుకు వేదాలం కోసం మెగాస్టార్ ఆచార్యకు కూడా కాస్త బ్రేక్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు టాక్ నడిచింది. కానీ తాజా సమాచారం ప్రకారం.. మెగాస్టార్ ఆచార్య తర్వాత వేదాలం రీమేక్ చేయడం లేదట. ఇప్పటికే మోహన్ రాజా దర్శకత్వంలో లూసిఫర్ రీమేక్ అధికారికంగా ప్రారంభించబడింది. చిరంజీవి ప్రస్తుతానికి వేదాలం రీమేక్ విషయాన్నీ పక్కన పెట్టేసాడట.

ఆ సినిమాలో హెవీ ఫైట్ సన్నివేశాలు డ్యాన్స్ నంబర్స్ ఉండటం వలన పక్కన పెట్టాడని తెలుస్తుంది. అలాగే హెవీ ఫైట్స్ డాన్స్ డిమాండ్ చేయని సినిమాలు చేయాలనుకుంటున్నారట చిరు. ఇక లూసిఫర్ చూస్తే మంచి కమర్షియల్ హంగులతో మాస్ ఎలిమెంట్స్ హీరో ఎలివేషన్స్ ఉంటుంది. కాబట్టి ఈ సినిమాలో భారీ ఫైట్స్ డాన్సులు చేసి జనాలను ఇంప్రెస్ చేయాల్సిన పనిలేదు. అందుకే వేదాలం సినిమా నుండి మెగాస్టార్ తప్పుకునే ఆలోచనలో ఉన్నట్లు ఇండస్ట్రీ టాక్.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989